REGD. NO. M. 3152 వెల 3 అణాలు ESTD 1930.

సంపుటి — 24
సంచిక — 11
★
14—3—52
శుక్రవారం

జమీన్ రైతు

THE ZAMIN RYOT, NELLORE

కంట్రోలింగు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

రాయలసీమక్షామాన్ని శాశ్వతంగా నివారించాలె

నెల్లూరుజిల్లా మెట్టతాలూకాల వినాశం విస్మరించరానిది

ఆంధ్రరాష్ట్రంలో అందరి దృష్టి క్షామపీడిత మై, దారుణస్థితిలోవున్న రాయలసీమపై వున్నది. రాయలసీమ ఈ ధ్వంసస్థితిని స్వయముగా చూచుటకు భారత ఆహారమంత్రి శ్రీ మున్షీ కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపూరుజిల్లాలలో 9, 10 తేదులలో పర్యటించారు. నిర్జనమైన గ్రామాలు, కళ్యాణవిష్టులైన ప్రజలు, చావుకు సిద్ధంగావున్న పశుగణం - మున్షీ ఆ ప్రాంతంలో కలుచోట్లచూచాము. దారిపొడవునా కన్పించేవున్న చెట్లుగాని, నీటియొక్కగాని ఆహారమంత్రికి కనబడలేదు. ఈ దుర్భర పరిస్థితులు స్వయంగా చూచినందువల్లనే, రాయలసీమ తక్షణ సహాయానికి పాతికలైవున్నదని మంత్రి అభిప్రాయం వెలిబుచ్చారు.

ఈటి రాయలసీమలోని పరిస్థితులు బెంగాల్ క్షామాన్ని గుర్తుకు తెస్తున్నాయంటున్నారు. ఇలాటి దుర్భర క్షామనివారణ ఒక రాష్ట్ర ప్రభుత్వానికి సాధ్యమయ్యేదికాదు కేంద్రము పూర్తిగా సహాయసానుభూతులను చూపనిదే పరిస్థితులు ఏమాత్రం కాసురచలేవు. దానికి ఇప్పటి పరిస్థితులను పరీక్షింగా తెలుసుకొనే దానికంటే, స్వయంగా చూడడం మెంతో అవసరం. స్వయంగా చూచి, ఆ తీవ్రస్థితి గమనించినపుడు సహాయానికి వెనుకాడడం జరగదు.

ఈ సమయంలో మున్షీ స్వయంగా పర్యటించడము ముదావహం. రాయలసీమ క్షామనివారణ కార్యక్రమాలకు మద్రాసుప్రభుత్వం కోటిన మూడుకోట్ల రూపాయలను కేంద్రం వెంటనే మంజూరుచేసి, కాటకనివృత్తికి తోడ్పడాలె. ఇది ఇప్పుడు తీసుకోవలసిన నివారణచర్యలు.

ఈ రాయలసీమజిల్లాలు తరచూ కాటకాలకు గురియౌతూ, వైతాంగం నీరసించిపోయింది. రాయలసీమను శాశ్వతముగా ఈ అన్నపు బారినుండి తప్పించడానికి, మైనర్ ఇరిగేషన్ పనులతోడు, బహుళ ప్రయోజనకరమైన ప్రాజెక్టులను నిర్మించడంకూడా ఎంతో అవసరము. ఇంతకుముందునుండి కొంతకు కొంతైనా నీటివసులుపయత్నంలో కృషిజరిగివుంటే, నేడు ఈ భయంకర పరిస్థితులు కలిగివుండేవిగావు.

కాని రాయలసీమజిల్లాలు తరచూ కాటకాలకు గురియౌతూ, వైతాంగం నీరసించిపోయింది. రాయలసీమను శాశ్వతముగా ఈ అన్నపు బారినుండి తప్పించడానికి, మైనర్ ఇరిగేషన్ పనులతోడు, బహుళ ప్రయోజనకరమైన ప్రాజెక్టులను నిర్మించడంకూడా ఎంతో అవసరము. ఇంతకుముందునుండి కొంతకు కొంతైనా నీటివసులుపయత్నంలో కృషిజరిగివుంటే, నేడు ఈ భయంకర పరిస్థితులు కలిగివుండేవిగావు.

కావున గాష్మకేంద్ర ప్రభుత్వాలు రాయలసీమ విషయంలో తక్షణసహాయంతోపాటు, శాశ్వత నివారణమార్గాలకూడా వహుంబిగించాలె.

రాయలసీమ జిల్లాలలో తరచూ నెల్లూరుజిల్లాలోని కొన్నితాలూకాలు క్షామానికి గురియై, అంతంతంచే అధ్వాన్నపరిస్థితిలో వున్నాయి. కాని పిటిషిమయం ఎవ్వరూ శ్రద్ధవహించడం లేదు, పట్టించుకోదలచలేదు. దీనికి కారణాలు అందరికీ తెలిసినవే అయినా, ప్రభుత్వం తన కర్తవ్యాన్ని విస్మరించడానికి వీలులేదు! అందువల్ల ఈ జిల్లాలోని పరిస్థితులనుగూడా పరిశీలించి, కొన్నింటనే తగినవిధంగా సహాయపడవలసి వుంటుంది.

*

మద్రాసు మంత్రివర్గ వ్యవహారాలు, తోపల ఏమిజరుగుతున్నదో గాని, బయటకు ఏమి తెలియడంలేదు. మొన్న ఢిల్లీలో తేలుకుందను కున్నారుగాని, ఇంకట ఏనిర్ణయమూ జరుగ లేదు. కామరాజనాడార్ ప్రకటన చూస్తే మాత్రం మద్రాసుకు ప్రజాప్రభుత్వ అదృష్టం లేదని స్పష్టమౌతున్నది. కొందరిమత అంటే నాడానుగారిచ్చిన నిర్వచనం అర్థశాస్త్రాన్ని అంతరంచే అవ్యాయుధస్థితికిలో వున్నాయి. కాని పిటిషిమయం ఎవ్వరూ శ్రద్ధవహించడం లేదు, పట్టించుకోదలచలేదు. దీనికి కారణాలు అందరికీ తెలిసినవే అయినా, ప్రభుత్వం తన కర్తవ్యాన్ని విస్మరించడానికి వీలులేదు! అందువల్ల ఈ జిల్లాలోని పరిస్థితులనుగూడా పరిశీలించి, కొన్నింటనే తగినవిధంగా సహాయపడవలసి వుంటుంది.

*

మద్రాసు మంత్రివర్గ వ్యవహారాలు, తోపల ఏమిజరుగుతున్నదో గాని, బయటకు ఏమి తెలియడంలేదు. మొన్న ఢిల్లీలో తేలుకుందను కున్నారుగాని, ఇంకట ఏనిర్ణయమూ జరుగలేదు. కామరాజనాడార్ ప్రకటన చూస్తే మాత్రం మద్రాసుకు ప్రజాప్రభుత్వ అదృష్టం లేదని స్పష్టమౌతున్నది. కొందరిమత అంటే నాడానుగారిచ్చిన నిర్వచనం అర్థశాస్త్రాన్ని కలుగజేస్తున్నది. ఇస్తే కమ్యూనిస్టులతో కలుపుకోవాలట! లేకుంటే పూనుండాలట!! ఇటీవల మనరాష్ట్రంలోని ప్రత్యేకపరిస్థితులను కొందరు దృష్టికెక్కే కాంగ్రెసు కమ్యూనిస్టులు మనమంత్రివర్గం రాలేదుకాబట్టి ఇటు పండితనెహ్రూ, కవి మాట మునుపటిలాగా చలామణి కాదుకాబట్టి ఇటు కాదారు మంత్రివర్గనిర్మాణంపట్ల ఎలాటి వ్యాఖ్యానాన్ని కవరచడంలేదు. ఈ కారణంతోనే, చిక్కుసమస్యగా తరిణమించిన తిరువాన్కూర్ కొచ్చిలాంటి వ్యవహారాలు పరిష్కారమైపోగా మద్రాసునివయం ఇంకా నానుడుగానే వున్నది.

వీరమించిన భావనగర్!



1948 నుండి మద్రాసు గవర్నరుగా ప్రజాభిమానాన్ని చూరగొన్న భావనగర్ మహారాజా పదవినుండి విరమించారు. కొత్తగవర్నర్ శ్రీ శ్రీప్రకాశ 12 తేది ఆధి కార ప్రమాణం స్వీకరించారు. సంస్థానాధిపుడైనా, ప్రజాయుగపు ప్రాముఖ్యాన్ని గుర్తించి, ప్రజాప్రభుత్వంలో విలీనమై అందరి ప్రేమాభిమానాలను చూరగొన్న భావనగర్ మహారాజాగారికి మాదన్యవాదాలు. క్రొత్తగవర్నర్ శ్రీ ప్రకాశ్ చిరకాలంగా కాంగ్రెస్ సేవకుడు. ప్రజానాయకుడు. నిర్దుష్టమైనవ్యక్తి. ఆలాటి వ్యక్తి మనకు గవర్నరుగా లభ్యంగావడం ఈ క్లిష్టసమయంలో మన అదృష్టమే అని చెప్పవచ్చు. ఎప్పుడూ ప్రజలమధ్య వున్న వ్యక్తికాబట్టి, పదవికి వచ్చిరావడంతోటి దుర్భరక్షామంతో బాధపడుతున్న రాయలసీమ సంచారానికి బయలుదేరుతున్నాడు. రాజ్యాంగ అధిపతిగా రాజసాలతో నిండిన గవర్నర్‌పదవికి ప్రజానాయకుడు నియమితుడు గావడం విశేషం! పాత గవర్నర్ భావనగర్ మహారాజాగారికి మా వీడ్కోలు! క్రొత్తగవర్నర్ శ్రీప్రకాశ్‌కు మాస్వాగతం!!

మద్రాసుకు గవర్నరుపాలనే శరణ్యం!

కాని ఈ సమయంలో ముఖ్యంగా గుర్తించవలసిన విషయం ఒకటి వున్నది. అదేమంటే, ఈ ప్రభుత్వం ఎన్నాళ్ళు వుంటుంది? ఎన్నాళ్ళు పనిచేస్తుంది? ఇప్పటి పరిస్థితులలో ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పడం కష్టమే అయినా, ఈ ప్రభుత్వం ఎన్నాళ్ళు వుంటుందో, ఎన్నాళ్ళు పనిచేస్తుందో ఎవరికీ తెలియదు.

సాహిత్యగోష్ఠి

మధురకవి మాధవపెద్ది

[1895—1950-2-6]

"ఎందఱుంలేదు లేదు కాక
పంచ్రెలఖండ కవిత్వ ర ప్యసం
కప్రిందము లంధ్రి నిత్యజన
గౌరవ భాజరు ఎట్టివారిలో
నెందఱికొన్ని సీసము ల
భియించిన యించినదూర్చ చేర్పులో
సుందరరామశాస్త్రి! నిన:
జూడు కెపందము తెల్గు వానికిన్"
—కమ్మల.

మనవరాని మధురకవి మన మాధవపెద్ది జన్మస్థానము గుంటూరు మండలమునందు ప్రసిద్ధమైన బాపట్లానికోదూరు.

ఇందు వారు లేరు అన్నీ పరిముఖులు ప్రభవించి, ఆగ్రామానికేగాక ఆంధ్రానికే అఖండయశస్సు తెచ్చిరి.

మాధవపెద్దివారు వెల్నాటి వైదికులు. అయినా మొదటినుంచీ వారు లౌకికవృత్తిలోనే వుంటూ ఖ్యాతిగాంచారు. లౌకికవృత్తిలో వుంటూ కష్టములైవుండుట అందరకు అబ్బే భాగ్యముకాదు. వారట్టి భాగ్యవంతులు. వారి వంశములో అటువంటి అదృష్టమా అందరూ ప్రయోజకులే. భావట్లలో ప్రసిద్ధులైన కాళిదాసు మాధవపెద్దే. సుబోధకులైన మాధవపెద్దిని (వెంకట్రామయ్య) యెరుగని రసికుడుండడు. చెన్నపురి ధాంపిటులో జానికిరామయ్య, చిత్రకారుడూ, కథకుడూ గోఖలే మొదలగువారు ఆయా రంగాల్లో అధిక ప్రసిద్ధులే. ఇక మన మధురకవి ప్రసిద్ధిని పేర్కొననక్కరలేదు.

ఇటు పండిత కాశ్యలలో ప్రసిద్ధులైనా ఈ వంశాలవారు సాహిత్యాభిరుచి పెన్నతోపెట్టిన విద్య. భారతాది కావ్యాలు పుక్కిటిపట్టు, శ్రీనాథుడూ కవిత్రయము నిరంతరమే, వారి పాఠమే. అటువంటప్పుడు ఆ వంశములో కవితావాసన వుండటలో ఆశ్చర్యమేమి?

వెంకట్రామయ్య తండ్రి పదకవితా ప్రసిద్ధుడు. మన 'మధురకవి' తండ్రి శంకరరాయ శాస్త్రి రామభక్తుడు. రామాయణము ఆయనకు నిత్య పారాయణము.

తండ్రివద్దనే బుచ్చయ్య కావ్యపాఠము చేశాడు. ఇటుల సాహిత్యప్రవేశముగాక సంగీతములోకూడా కొంత అనుభవము సంపాదించాడు.

శాస్త్రి పెంగి పెద్దవాడైనతర్వాత వంశపర్యాదానుసారం లౌకికవృత్తిలో ప్రవేశించి వస్త్రాల వర్తకం చేస్తూవుండేవాడు.

మాధవపెద్ది లక్ష్మీనరసయ్య; బుచ్చయ్య, వెంకట్రామయ్య మొదలగు పుత్రకాముల కూడగట్టి నాటకాలు ఆడించుటవల్ల అందులోను అంతో యింతో అనుభవము పొందాడు.

ఇన్ని అనుభవాలు అందుకొన్నతర్వాత ఆయనలో కవితాంకురము కలిగినది. అది నేర్పు కున్నదికాదు. సహజాంకురము.

పద్యములలో పదకవిత ప్రారంభించి, అనంతరం ఆశుకవిత్వం, అటుపిమ్మట చెళ్లపిళ్లవారి వెంటవేర కడియంలో రెండుసంవత్సరాలపాటు మధుమ, శాఖాది చెప్పుకొన్నాడు.

ఈసాహచర్యములో వెంకటశాస్త్రిగారు తన శిష్యునిగురించి చెప్పినమాటలు గమనించుటకు అవసరమని భావిస్తాను.

"ఇతడు ఇరువది అయిదేండ్లకు పూర్వము నాయొద్ద కొన్నాళ్లు మాఘ కావ్యమును, కొంత నియమ చదువుకొనుటకు వచ్చినాడు. మాఠంప కులమునందు కన్న కల్లిదండ్రులకున్నను, అధిక భక్తిగానుండి చదువుకొన్నాడు. కాని అతనికి తోచినట్లు చదువుటయేకాని, నా పేరొందుటను బట్టి చదువువాడుకాదు. ఇతనికప్పటికే తెలుగులో మంచి కవితాధార యుండెడిది. ఎట్లో కొంత కాలమువరకు, మాఘములో కొంతవరకును చెరచెప్పినాడు. ఇతనిచదువు గానముతో మిళితముగా వుండునేగాని వాడు కేవలస్థిరలేనే, ఈతనికి 'నాదనామక్రియ' అనెడి రాగముమీద నభిమానమెక్కువ. ఆ కారణమువలన నాకు శిష్యుడైనాడా నా చదువుధోరణి ఇతర శిష్యులతోపాటుగా నీతడనుకరించు వాడుగాడు"

(1937—11—20)

ఈశిష్యుని ప్రతిభను గుర్తించిన గురువు 'స్వయంకృతప్రజ్ఞుడు' అని బిరుదునిచ్చాడు. కాని ఈ నిరాడంబరుడు దానితో గొప్పవాడననిఅను

శ్రీ

గొర్రెపాటి
వెంకటసుబ్బయ్య

కొనక పోవుటేగాక తన్నుగూర్చి 'ఎరగ్రోయదిగజారుపెద్ది మాధవపెద్ది' అని చెప్పకొంటూ వుండేవాడు.

వెంకటశాస్త్రిగారి సన్నిధానమున వుండుటవల్ల పరిహాసగవిశేషాలు, కవితారహస్యాలు, గ్రహించుటద్వారా ఈయనకవిత్వానికి దోహదమబ్బింది.

అనంతరం సుందరరామశాస్త్రి జీవితయాత్రకై మినమనుర్ముకల్లో తెలుగుపండితుడై దానితోపాటు మిస్పెమ్మలకు తెలుగు చెప్పవాడై కొంతకాలము ఉపాధ్యాయవృత్తిలో మెలిగాడు.

ఈదశలోనే ఈయనకు భార్యావియోగము ప్రాప్తించింది. పిదప సుందరరామశాస్త్రిలో పెద్దమార్పు వచ్చినది.

పారలౌకికచింత ఈయనలో ప్రాధాన్యత చెందింది. దీనితో కావ్యానందంద్వారా బ్రహ్మానందం సాధించడం జరిగింది.

ఒక భార్యావియోగమేకాక, ఆర్థికంగానూ, అనారోగ్యముకల్లను, ఆయన అధికంగా బాధపడ్డాడు. అయినా అవి ఆయనను గ్రంథకర్తయై పారలౌకిక చింతకే పురికొల్పినవి

ఆయనకు ఆరోగ్యప్రదాత—డాక్టరు గోవిందరాజుల సుబ్బారావు. ఇతర అంద వేదాంతం లక్ష్మీనారాయణ. ఆఖరుదశలో ఆయనకు నివాసం తెనాలి అయినది.

పింగళి, కాటూరి కవిజంటలో, మాధవపెద్దికి ద్వితీయునితో పరిచయంకలిగింది. ఆపరిచయం మైత్రిగా అభివృద్ధిచెందింది. వీరిద్దరూ కలిసి జీవులయ్యారు. కోమలహృదయుడైన కాటూరిమైత్రి భావముకల్ల మాధవపెద్దికి మాన్యతకలిగింది.

గురుగ్రంథ సాహెబ్ వల్ల లోకజ్ఞానవృద్ధి అయింది. ఈ సంగతే కవి ముఖమున గురుదేవు లంటూ ఇలా తెలుపబడింది.

"ఆయనలేమి శివ్యులక
మాటువు నొసంగెనో, కాని నా
చేయని కాదు లోకమున
చేయుటబంటి గురుండు లేనే
డీ రెయిక జన్మమందెటుని
ఏమిటిభుంటుపూలిట్టి జన్మమల్
చేయుటకుగాని చెంతటక
నిత్రథ్రుకే గురుబోధ గావ్వక"
"ఆనా కాటూరి వెంకటేశ కవనం
బన్ తోటిదయే మాలయై
లోనన్ మట్టుగొన్నగారాలిదు నె
ద్దింకోప్రిరి తేదాంత ల
క్ష్మీనారాయణవర్యయే గురువటుల్
శిక్షించెడిన్ మనక
త్యానన్ గుప్తమొనర్పం గాబడిన కై
వర్యమ్ము గుర్తించగన్"

ఇచ్చి సుందరుని స్వభావాన్ని గురించి ఇంచుక చెప్పక తప్పదు. కవికేగాదు, రసయుక్తైన ప్రతి వానికి తనరచన వినిపించాలనే కోర్కె వుంటుంది. సాహిత్య ప్రియులందరకు తెలిసిన విషయమే. ఇక ఈయనకనుక కొండూరి మరో కవికి వున్నదో, లేదో చెప్పుట కష్టము. ఈయన సుకృతివలన సహృదయుడైన శ్రోత లభించాడు. ఆ శ్రోతే కాటూరి కవి. వినుకుని రాము ము చేయుండా వినుటలో వెంకటేశ్వరరావుగారిని వినుతించకలేనే. ఆయన చెవి ఈయన కవితకు ముఖ్యాదోహదము కలిగజేసిందని చెప్పుట అతిశయోక్తి కాదు.

శాస్త్రిగారి కావ్యానందానికి కాలపరిమితి లేదు. ఆయన ఎక్కడవుంటే అది ఒక చిన్న సమావేశమయ్యేది. ఇంతేగాదు. గత పదిసంవత్సరాలుగా జరిగిన నవ్యసాహిత్యసభలలో ఆయనలేనిసభలే లేవు. ఆయన సభకు అలంకారము. అతిలాఘవ్యమైనకంఠంతో ఆయన పద్యపఠనం ప్రారంభించారంటే సభలో అయినా సరే ఎంత అల్లరిగావున్నా సరే నిశ్శబ్దమయ్యేది. ఆ శక్తి ఆయనలోవున్నంత అన్యులలోలేదంటే అతిశయోక్తికాదు ఆయనకండూతి ఇతరులకు బాధకరంగాక ఆనందకరమైయుండింది.

మరియొక గుణవిశేషమేమిటంటే ఆయన స్వభావముచేతనే హాస్యప్రియుడు. ఇది ఈ కవికేగాక మాధవపెద్దివారందరికీ కలదు. ఉత్కార్యములలోగాని, వలుగురు కలుసుకున్నప్పుడు గాని, వారిలోవారు విసురుకునే చలోక్తులు, పరిహాసోక్తులు, ఎట్టి వానినైనా పరితృప్తంగం చేయగలవు. నవ్వించడమంటే ఎక్కిరించడము, ఏడ్పించడము, నొప్పించడముగాదు నొప్పించకుండానవ్వించడములోనేవున్నదిగొప్పగుణము.

ఎదుటవానినిగురించి నవ్వటము గాదు శాస్త్రిగారిలో వున్నది. ఆయన హాస్యములో వున్న విశేషణమంతా తన్నుతానే నవ్వుకోగలిగిన సంస్కారములో వున్నది.

తెనాలి రామలింగనివలె వరలోపాశ్యేమంచేసినట్లయితే ఆయన హాస్యముమీద లోకానికి శ్రేయము, ఆసహ్యము జనించి, హాస్యకవితాప్రయోజనమే వమ్మయ్యేది. తెనాలివానికి ఈయనకూ లేదా తెల్పాలంటే అతడు వికటకవి, ఈతడు హాస్యకవి.

తన లోపాలనుచూచి తాను నవ్వుకోగలిగినవాడు. ఇతరుల లోపాలను సానుభూతితో చూడగల్గుతాడు. కనుక లోకం పట్ల అపాయంగా అనుకంపముతో నవ్వదము ఆరంభిస్తే లోకంకూడా నొవ్వకుండా నవ్వగలదు.


ఈగుణవిశేషమే ఆయనకు హాస్యప్రకృతిలో అద్వితీయునిగా చేసినది.

ఆయన పరిశ్రుతి కనుగుణంగా ఆయన రూపురేఖలు అందుకు అనుగుణంగా తోడ్పడినవి—నామవాచకాకారం, కొంచెం స్థూలం, పిలకమట్టు, గుండుపెట్టని చొక్కా, చలువ ఉత్తరీయ వుమదళ, చేతిలో పాడుంకాయ, పాడుంబాళలతో ముక్కు—

నిరంతర కవితా గోష్ఠి, హాస్యపరిశ్రుతివల్ల ఆయన అందరకూ ఆప్తుడు కాగలిగాడు.

● రాకవ 7-వ పేజిలో


కామినీయా నూనె (రిజిష్టర్డు)



శిరోజములకు - మెదడుకు
అద్భుతమైన శాస్త్రోక్తమగు
తలనూనె

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును — తలను — మెదడును చల్లబరచి — వెంట్రుకల పెంపుకొరకు గట్టిపరచును — శిరోజములకు అందమును — కాంతిని కలిగించి మీ కంఠ పరిమళము వలన మనసునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]



ఆకర్షణీయమగు పరిమళ రంజకము
ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు
మీ సహవాసుల ఆనందము నొందుడు.

ఈ వాసన శౌరగుటయందు అసమాన్యఖ్యాతిని ఇరకాలముగ నిలిపియున్న యీవాసనద్రవ్యమును కొన్ని బొట్లు మీ చేతులుపై వల్లెనితో దుస్తుల పరిమళించు వుసంతమువంటి వాసన కలుగును.

శ్రేష్ఠమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGTS:—Anglo-Indian Drug & Chemical Co., BOMBAY.

లోకాభిరామాయణం

● ముండిజగన్నాధం ●

ధరలు తగ్గినవి. మందిపని జరిగింది

ఇట్లువుండగా, కాంగ్రెసును మేము బలపరచేవారము కాము—అని వ్యాపారప్రముఖ మందలి వ్యాఖ్యానిస్తున్నది.

ఎవరిని బలపరచినా, ఈ ఫలితం తప్పదు.

బ్యాంక్ రేట్ పెరిగింది. అమెరికా నుండి సరకుల దిగుమతులు తరిగింది. వ్యాపారానికి అప్పు అమిత సులభంగా దొరకడం అసాధ్యమైనది

అందువల్ల స్పెక్యులేషన్ వ్యాపారానికి ఆటంకం కలిగింది. ధరలు కొరియాయుద్ధానికి పూర్వపు స్థితికి ఇంచుమించుగా వచ్చినవి.

ఇకమీద, ఎగుమతి-దిగుమతి పాలసీలతో, ఉత్పత్తిని ప్రోత్సహించే పెట్టుబడిని అధికం చేసే నీతితో జాగ్రత్తవహించి మెలగితే, డిప్రెషన్ రాదు.

★

గాంధీజీ కుమారుడు శ్రీ మణిలాల్ గాంధి దక్షిణాఫ్రికాలో సత్యాగ్రహం ఆరంభించాడు. పరిస్థితానికి ఇది వ్యక్తిగతము. ఇందులో ఉపవాస దీక్షకూడా వున్నది—21 రోజులవరకు.

శ్వేతముఖులు కానివారు పోరాదని నిర్దేశింపబడిన స్థలములకు వెళ్లి తాను కూర్చొని, కాపురంలోనిఅన్యాయాన్ని ఎదిరించి, దక్షిణాఫ్రికా పరిపాలకులఅక్రమాన్ని లోకానికి వెల్లడిచేశాడు.

ఆటుతర్వాత ఈ ఉపవాసం మణిలాల్ జీ ఆరంభించాడు.

శ్వేతముఖులంతా కలిసి ఏప్రిల్ 6 తేదీన ఒక బ్రహ్మాండమైన ప్రదర్శనం చేయదలచుకుని, అందులో ప్రముఖపాత్ర వహించుటకై మణిలాల్ జీని వారు కోరిరి. కాని ఆ కోర్కెను మణిలాల్ జీ మన్నింపజాలక పోయెను. ఒక ఉద్యమాన్ని ఆ ఎత్తున నడిపించుటకు అవసరమైన శక్తి, సామర్థ్యములు, చిత్తశుద్ధి తనయందు కలవో లేవోఅని ఆయన సంశయించెను. అంతేగాక యేప్రిల్ 6 తేదిన ప్రదర్శనములో పాల్గొనబోవు సంస్థలన్నిటికీ నడవడి విషయమై సరియైన నీతిబోధలేని కారణంచేత, ఆ ప్రదర్శనంలో తాను పాల్గొనేటంతటి దక్కైనా కనీసం కొంత పారిశుద్ధ్యం అవసరం గనక ఉపవాసదీక్షను తాను గైకొనవలసి మణిలాల్ జీ తెలియజేసెను.

దక్షిణఆఫ్రికా స్వాతంత్ర్యం పొందిన దినం ఏప్రిల్ 6. శ్వేతముఖులు ఆ ఉత్సవం జరిపే రోజునందే, వారి బారినుండి విముక్తి పొందదలచిన వారంతా ఆలోచనచేసే తమ ఆందోళనను లోకానికి వెల్లడిచేయ దలచుకున్నారు.

మధ్య ఆఫ్రికాలో కూడా, గంగుజాతుల వారి ఒత్తిడివలన, అక్కడి శ్వేతముఖుల పన్నాగడలకు ఆటంకం కలిగింది. అక్కడవుండే ఉత్తర-దక్షిణ రోడిషియారాజ్యాలను యేకం చేసి శ్వేతముఖులు - ఇతరజాతులవారిపై యేకచ్ఛత్రాధిపత్యం వహించుటకు పూనుకున్నారు. దానిని నిరోధిస్తూ చాలకాలంగా గంగుజాతులవారు గావించిన ఆందోళన సఫలం కావచ్చును

తూర్పు ఆఫ్రికాలో (కెన్యా) శ్వేతముఖులు కొద్దిగా సంస్కరణలు ఇతరులకు ఇవ్వజేదు. అక్కడా ఆందోళన సాగుతున్నది

నడుమటినిస్తూన, నోర్టునోస్టేసిమలో ఆఫ్రికనులపార్టీకి ఎన్నికలలో మెజారిటీరాగా, దాని నాయకుడైన ఎంకామ్రోమా ప్రధానత్వంలోకి తీసుకోబడం జరిగివుండెను. అంత మాత్రం చాలదు - అతనికి సరియైన స్థానమును ఈయవలెను - అని ఆందోళన జరిగేటప్పటికి, అతనిని ప్రధానమంత్రిగా పేర్కొనడమైనది

ఈవిధంగా ఆఫ్రికనుల ప్రతిభ వెలుగుతుంటే కడుపుమండి దక్షిణ-ఆఫ్రికా కార్యవాహకవర్గ ధురంధరుడు మలానయ్య కండ్లెర్రజేస్తున్నాడు

ఔరా! ఏమా పౌరుషము! ఈ బ్రిటిష్‌వారికి, బుద్ధిలేదయా నిజంగా! చదువురాని నల్లవారికి స్వరాజ్యమా? బాధ్యతాయుతప్రభుత్వం రక్షకకుడులా నడిపించుకోవడమా? - అని దక్షిణఆఫ్రికా నియంత మండిపడిపోతున్నాడు.

ఆఫ్రికాలో మలానిజం రోజులు దగ్గర పడినవి.

★

కొరియాలో పెద్ద పెద్ద విషయాలపై సమాధానం కుదిరినా, చిన్న చిన్న విషయాలపై మళ్లీ తకరార్లు మొదలు!

యుద్ధవిరమణ తేటతెల్లం కాకమునుపే, వెంటనే ఒక రాజకీయ సమావేశం జరుపుకుని వివాదాంశములన్నీ పరిష్కరించుకుందామని ఉభయులూ అనుకున్నారు. ఈ ఏర్పాటు శ్రేయస్కరంగావుందని అంతా అన్నారు.

ఇంతలో, 1000 మంది అమెరికన్ యుద్ధ ఖైదీలను కొరియాలోగాక చైనాలో క్యాంపులలో ఉత్తర కొరియన్లు పెట్టినట్లు సమితివారికి తెలిసింది. ఆ సంగతినిగూర్చి వారు ప్రశ్నించగా అందుకు సరిగా సమాధానం రాలేదు.

సమితివారుకూడా కొన్ని ఇతర అక్రమ చర్యలను ఎదటివారు చేస్తున్నారని ఆరోపించారు.

క్రిమి వినిరోగం అమెరికనులవల్ల జరుగుతున్నదిగనక, సమితివారు దానిని ఆపకపోతే, దానికి తగిన ప్రతీకృత్యాన్ని ఇవ్వటానికి చైనా సిద్ధంగావుందని పెకింగ్ రేడియోలో ప్రకటించారు.

★

హైడ్రోజన్ బాంబు తయారయ్యేకొద్దీ ప్రతిపరమాణుగర్భం కాంతివంతమయ్యేకొద్దీ చాలా మంది జడుస్తున్నారు

అసలా హైడ్రోజన్ బాంబు వినియోగం కానంతే, ప్రజలకు మేలేవుతుంది. వినియోగంలోవుంటే, రక్షించిన ఇరులకైనా కొంతమేలే ఇందుకల్ల!

★

వీనస్ అనే ప్లానెట్ మీద జీవరాశిఉన్నదని ఒక రష్యన్ విజ్ఞాని తెలుపుతున్నాడట. అట్టే ఇతర ప్లానెట్లలోకూడా జీవరాశివుండవచ్చును.

రష్యా అమెరికా సంఘర్షణలో ఈ ప్లానెట్ (మనభూమండలం) మీద జీవరాశి వుండడం దుర్లభంగనక ఇతర ప్లానెట్ల ఆక్రమణకై ఆలోచనచేయడం దూరదృష్టిగలదే!

చక్కెర కొటాలేదట. మొన్న ఒక గర్భిణీ స్త్రీకి అవసరమై, ప్రాణంమీదికివచ్చి చక్కెర కావలసినప్పుడు, ఎక్కడా దొరకలేదు. ఇతరపోట్ల విస్తృతింపుగా దొరుకుతుంటే మేమేమిపాపం

● కొరత ఆఖరుపేజీలో

భారతీదేవిగారి పర్యటన వాయిదా

ఈ నెల 14, 15, తేదులలో నెల్లూరు జిల్లాలోని కావలిప్రాంతాలలో పర్యటించవలసిన శ్రీమతి భారతీదేవి రంగాగారి కార్యక్రమం వాయిదాపడింది. తిరుగా ఆమె ఎప్పుడు పర్యటించేది ముందు తెలుపబడును.

పల్లెటూళ్లు

24 క్రొత్త పోస్టాఫీసులు

క్రొత్త పోస్టాఫీసులు :- రెండువేల జనాభాగల గ్రామాలలో క్రొత్తగా పోస్టాఫీసులు స్థాపిస్తున్నారు. ఈ సంవత్సరం మన జిల్లాలో పోస్టాఫీసులు స్థాపించబడిన గ్రామాలు—

కావలి తా॥ :- చినాకిపట్ల.

కనిగిరి :- రావిగుంటపల్లె.

ఉదయగిరి :- వడ్డెమటినాయుడుపల్లె, తిమ్మానాయుడుపల్లె, దుంపురూరు.

కావలి :- దామరాల, బక్కిపల్లిగూడూరు, అల్లిమడుగు.

కోవూరు :- పడుగుపాడు, పార్లపల్లె, కాత్తరాజుపాళెం, ఇసుకపాళెం, చెన్నూరు,

ఆత్మకూరు :- పొంగూరు, నార్పూరు.

నెల్లూరు :- కొమరిక, సేదూరు, తోటపల్లి, సౌత్ మోపూరు, వైనంపురం, వల్లూరు.

రాపూరు :- ఊటుకూరు.

గూడూరు :- చిల్లకూరు, గునుపాడు.

◆◆ ◆◆ ◆◆

దాసలకొండ బాలసంఘం :- పుణ్యమైనట్టి శివరాత్రి పర్వదినము రంగస్థలమున నేస్తులతో 'కృష్ణలీల' అని బాలసంఘపు బాలురు మెప్పించగలిగి విబుధజనుల.

—ఒక రసజ్ఞుడు.

◆◆ ◆◆ ◆◆

కనిగిరి వర్షం :- గత 23, 24 తేదులలో అరపదును వర్షం కురిసింది. అది తాలూకా అంతా గాదు. ఏ రెండుమూడు గ్రామాలలో మాత్రమే. ఇది ఏ పైర్లకూ ఉపయోగం లేదు. పైరు పెట్టుకోసివుండిన రాగి పైరు తడిసి పోయింది. నీటికి చాల కష్టపడుతున్నారు. తాలూకా కోటిపోయైనా పరక్ ఎన్నిల్లు వున్నాయి. అప్పుడప్పుడు బాధలు అనుభవించవలసివస్తుంది.

—టి. మాలకొండారెడ్డి.

◆◆ ◆◆ ◆◆

ఈదూరు సవాలు :- కాసనపల్లయ్యగారు కృష్ణరావు మా గ్రామస్తులపై 'అరుణరేఖ' ద్వారా గావించిన ఆరోపణలలో ఒక్కటీ నిజంలేదు. కృష్ణరావులాంటి బాధ్యతగలవ్యక్తి మా గ్రామం వచ్చి, విచారించి, అభిప్రాయం వెలిబుచ్చడం ధర్మం. ఈ విధమైన బాధ్యతారహిత ప్రకటనలవల్ల గ్రామాలలో రైతుకూలీలమధ్య పొరపొచ్చెంచెనే, గ్రామాలు, ఆరాటం పాలుకాగలవు. ఇకమీదనైనా ఇలాంటి కపట బుద్ధిప్రకటనలు చేయవద్దని మా సలహా

—పోలంరెడ్డి ఈశ్వరరెడ్డి

◆◆ ◆◆ ◆◆

వెంబులూరు:- మా కేపల్ పాపులకు

కావలి డి॥ ము॥ కోర్టులో

A. D. M. C. S. C. S. 12 of 52

చేరెడ్డి బాలయ్య ... —వాది.

చీరెళ్ళ వెంకటసుబ్బయ్య —ప్రతివాది.

కావలిగ్రామంలో వాదికివుండు చిల్లర అంగడివ్యాపారంలో ప్రతివాది చిల్లరసరకులు వగైరాలు పట్టుబడిపట్టుతూ, లావాదేవి జరిగిందుమూలవచ్చిన బాకీపద్దులు ప్రకారము రు 220-0-3 లు రాలట్టుకోవటకు వాదిదావా దాఖలు చేసినందుకు దావాకోటీసు నిమిత్తము కోర్టువారు 27-3-1952 తేదికి వాయిదా వేసినారు. గనుక సదరు వాయిదారోజు పగలు 10 గంటలకు ప్రతివాది కోర్టుకు హాజరై తనకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను, లేనియెడల వాయిదారోజు ప్రతివాది పరోక్షమందు తీర్మానించబడును.

—రేపూరు వెంకటసుబ్బయ్య—వాదివకీలు.

చీనీ, మామిడి, టెంకాయ, సపోటా వగైరా ఫలసాయం ఏలం

శ్రీ దువ్వూరు నారాయణరెడ్డిగారి తాలూకు క్రింది వివరించిన తోపులలోని ఫలసాయం 30—3—1952 తేది మధ్యాహ్నం 2 గంటలనుండి 6 గంటలవరకు **కోటలో** రెస్టుహౌసువద్ద బహిరంగ యాలము వేయబడును.

(1) రైతుసత్రములో: మామిడి - చీని - సపోటా - జామ వగైరాచెట్ల ఫలితములు సుమారు 50—0 యకరాలు.

(2) చీమలతిప్పతోట: మామిడిచెట్ల ఫలితములు సుమారు 60—0 యకరాలు.

(3) కోట రైసుమిల్లువద్ద: చీని - సపోటా - పనస - టెంకాయ - జామ వగైరా చెట్ల ఫలితములు సుమారు 25—0 యకరాలు.

(4) కోట: బలజలమామిడిచెట్ల ఫలితములు సుమారు 15—0 యకరాలు.

(5) గూడలిగ్రామం తూర్పుఖండ్రికలో: మామిడి - సపోటా - పనస - టెంకాయ, చీని - అనాస - జామ వగైరాచెట్ల ఫలితములు సుమారు 100—0 యకరాలు.

(6) గూడలి దక్షిణపాలెంలో: మామిడి - సపోటా - టెంకాయ - చీని - అనాస వగైరా చెట్ల ఫలితములు సుమారు 15—0 యకరాలు.

—కొడవలూరు పిచ్చిరెడ్డి.

డి. యస్. ఆర్. కోట ఆఫీసు — కోట - గూడూరుతాలూకా.

హెచ్చరిక!

వెంకటగిరి తాలూకా, దక్కవోలు గ్రామము నందు ఉండుచుండుటంటి దుర్గా శ్రీరాములయ్య ఇల్లునుగాని, దానిలోని సామానులుగాని, అమ్ముటనుగాని, కొనటనుగాని, యెవరికి హక్కులేదని యిందుమూలముగా తెల్పడమైనది! అట్లు ఎవరైన అమ్మిన, యెవరైన కొనినయెడల వారికి యిపుడు తీసుకొను చర్యలకు బద్ధులు అగుదురని అందరికి యిందుమూలకముగా తెలియచేయడమైనది.

ఇంటి స్వంతదారు,
దుర్గా జానకిరామయ్య.
రాయజీవీధి – నెల్లూరు.

రామచంద్రపురం డి॥ ము॥ కోర్టులో

O. S. 324 of 51. E. P. 508 of 51.

మీనవిల్లి సత్యనారాయణమూర్తి —వాది.
కల్లా అప్పలస్వామి —ప్రతివాది.

యీ నెంబరు డిక్రీనిబట్టి ప్రతివాదితాలూకు యీ స్థిరాస్తి రాఖలా అనగా దిగువ షెడ్యూలు రాఖలాస్థిరాస్తి పైకోర్టువారిఎదుట 19-3-52 తేదిన వేలంకాబడును. పాడుకునేవారు పాడుకొనవచ్చును. పాటదార్లకు కావలసిన యాదవస్తు సంజాయిషీ వారి అడ్వోకేటుగారి ఆఫీసులో దొరుకును. వేలంకాబడు ఆస్తివివరం— తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం తా॥ రామచంద్రపురం సబ్ డి॥ లో చేరిన వెదురుపాక గ్రామంతాలూకు ప్రతివాదితాలూకు 1-వ ప్రతి లేరాయితీ పల్లం రివిజను సర్వే నెం. 393/1 కు భూరా యె 2-97 ట్లలో వుత్తరం యె 1-50 ట్లుకు హద్దులు:- [తూ] కల్లా చినసుబ్బన్న తా॥ భూమి [ప] దండు క్రిష్ణారావుగార్లు తా॥ భూమి [ఉ] కల్లా చినమాగన్న తా॥ భూమి కొంత, కుక్కల సత్యం తా॥ భూమికొంత [ద] కల్లా పుల్లాలు తా॥ భూమికొంత, పాకల సూరయ్యగారి భూమికొంత, 2-వ ప్రతి నెం 395/5 కు భూరా యె 0-42 ట్లలో తడమర యె 0-15 ట్లుకుహద్దులు: [తూ] కల్లా పుల్లాలు తా॥ భూమి [ప] కల్లా వెంకన్న తా॥ భూమి [ద] బస్వా లక్ష్మమ్మ తా॥ భూమి [ఉ] టేకమూడి గంగయ్య భూమి. వెరసి రెండు ప్రతుల భూమి. యె 1-65 ట్లు భూమిన్ని వేలంకాబడును.

—చిగురుపాటి వీరరాజు, వాదిఅడ్వకేట్.

గుంటూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 57 of 1949 E. P. 574 of 1951

ఆళ్ళ అప్పమ్మ ... —వాది.
ఆళ్ళ నరసింహారావు ... —ప్రతివాది.

యీ దిగువ వివరించిన ఆస్థి పైన తెలిపిన పర్సన కోర్టువారివల్ల 14-4-1952 తేదిన వేలం వేయబడును. గుంటూరు డి॥ మంగళగిరి సబ్ డి॥ వెంకటపాలెంలోని (1) డి. నెం 133/3 కు రు 3-4-0 లు శిస్తు యె 0-87 సెంట్లు. డి. నెం 134/2 కు రు 1-8-0 లు శిస్తుగల యె 0-40 ట్లు మొత్తం యె 1-27 ట్లు హారిజనోద్యోటాలో ప్రతివాది హిస్సా ½ వంతు. యిందులో కట్టివున్న పెంకుటియిల్లు - కాపురంచేయుచున్నారు. (2) డి. నెం 58/1 కు రు 15-6-0 శిస్తు గల యె 3-52 ట్లు లంకభూమి.

మనవి:- యీ కంటెంట్ కృష్ణికోట్లు రాఖలా అన్యాక్రాంతములు యీ డిక్రీ దర్వల చేయబడినందున యీ రాజీ ఆస్థిని బాధించవు.

—నైనా గోపాలకృష్ణయ్య—వాదివకీలు.

జమీన్ రైతు చందా

సంవత్సరమునకు	10-0-0
అర్ధసంవత్సరమునకు	5-0-0
విడిప్రతి	0-3-0

—పెండ్లికట్నం రు 116 లు—

వెమ్మపాటి రంగనాయకులు గారి పుత్రికయున్నూ, శ్రీ వేలూరు సంజీవప్ప నాయుడుగారి మరదలున్నూ అగు చి॥సౌ॥ వెంకమ్మగారికిన్నీ, శ్రీ లంకపల్లి నారాయణస్వామినాయుడు గారి పుత్రులున్నూ, పాదలమారులో సెంట్రల్ యెక్సైజ్ ఇన్‌స్పెక్టరుగారున్నూ అయిన ఆయుష్మాన్ శ్రీరాములు గారికిన్నీ 12.3-1952 రాత్రి నెల్లూరులో జరిగిన పాణిగ్రహణ మహోత్సవ సందర్భమున శ్రీ వేలూరు సంజీవప్ప నాయుడుగారు "జమీన్ రైతు" కు రు 116 లు విరాళమిచ్చి పోషకపదవినందుకొనిరి. వారికి సదా కృతజ్ఞులము. వధూవరులకు భగవంతుడు చిరాయుర్భోగ్యముల నిచ్చి రక్షించుగాక!

ఇట్లు
నెల్లూరు వెంకట్రామానాయుడు,
మేనేజింగ్ ఎడిటరు.

జమీన్ రైతు

14—3—1952 :: శుక్రవారము
శ్రీ ఖర, ఫాల్గుణ బహుళ తదియ

స్వయంకృతాపరాధం!

నేడు దేశమంతటా ఒక విధమైన అర్థిక మాంద్యం వ్యాపిస్తోన్నది. ఎక్కడా ఒక్క దమ్మిడీ అప్పుపుట్టక కోటీశ్వరులమంది పేద వారివరకు డబ్బుకు కటకటలాడుతున్నారు. డబ్బుకొరవైతే ఇటుకటు తప్పిందో అప్పుడే దాని ప్రభావం మార్కెట్‌లో గోచరమైంది. వివిధ వినియోగవస్తువుల ధరలు క్రమంగా తగ్గిపోనారంభించాయి. డబ్బు చలామణీకి ధరలకు అవినాభావసంబంధం వుండేటట్టే, యీ ఆర్థికమాంద్యం ప్రారంభమైంది.

యుద్ధావసరాలకొరకు ఇన్‌ఫ్లేషను మూలంగా రూపాయయొక్క నిసరైన విలువను తగ్గించిన కారణంగా వస్తువుల ధరలన్నీ చుక్కలనెత్తుకొన్నాయి. తత్ఫలితంగా మధ్యతరగతి ప్రజలు మంచిదెబ్బతిన్నారు.

ప్రభుత్వం తన యుద్ధావసరాల విషయమే విశేషించి ప్రత్యేకశ్రద్ధ వహించిందేగాని, సామాన్యప్రజల నిత్యావసరాల విషయమై తగినంత శ్రద్ధవహించని కారణాన, 'స్వతంత్ర' వ్యాపారస్థులకు మార్కెట్ గుత్త అయిపోయింది. కడకు యీనాటి ధరల పతనానికి వారే పెరాళ మూలకారణమైంది.

ప్రభుత్వ అసహాయతను అలసత్వాన్ని ఆధారంగా తీసుకొని, మార్కెట్‌లోనికి వస్తూన్న వస్తుసామగ్రినంతటిని యీ గుత్తవ్యాపారులు ఖరీదుచేసి రెండోకంటికి తెలియకుండా వాటన్నిటిని దొంగబజారులో నిల్వచేసి, అధికంగా 'వస్తుక్షామాన్ని' కల్పించి, తమవద్ద నిల్వచేసియున్న వస్తువులకు మంచిగిరాకీ పుట్టించి, అధికలాభాలు గడించారు. ఇదే ఆటను కలకాలం కొనసాగించుకోగలమనే దురాశతో యీ రేసూ మళ్లీ ప్రారంభించారు.

కాని వారి దురాశ దుఃఖంచేటయింది. అటు అమెరికా కొనుగోలును తగ్గించింది. తత్కారణంగా ఎగుమతుల వ్యాపారం తగ్గింది. దేశీయంగా అటు గత సంవత్సరాలుగా బ్యాంకు లిచ్చినఅప్పులు ఆధారంగా కొట్లకు కొట్లు నిల్వ చేసుకున్న యీ స్వతంత్రవ్యాపారస్థులు "బాకీదారు" బ్యాంకులు వత్తిడిచేయ నారంభించాయి. కొత్తగా అప్పు లు పుట్టడంలేదు. ఇక యీ పరిస్థితిలో అయినకాడికి అమ్ముకోడానికి దిగారు. పర్యవసానం నిన్న కాలుక్రింద పెట్టకొనని కోటీశ్వరులు పకీరులుగా మారిపోతున్నారు. ఎవరు యెంత యెక్కువ దొంగనిల్వలు చేసివుంచితే వారు అంత యెక్కువ పెద్ద పకీరుగా మారిపోతున్నారు!

ఈ స్వయంకృతాపరాధాన్ని వారు అనుభవించి తీరవలసిందేకద్దా కాలంలో ప్రజలపొట్టలపైకొట్టి తమ పొట్టలునింపుకున్న కోటీశ్వరులకు శాస్తి జరగవలసిందే. వారినీపరిస్థితినుండి రక్షించవలసిన అవసరంలేదు. అతే ప్రభుత్వమీ కొంతగా గుర్తించుట ముదావహం. ఐతే ఈ స్వతంత్రవ్యాపారులు కల్పించుకున్న యీ ఆర్థికమాంద్యంవల్ల నిజమైన వుత్పత్తిదార్లు (రైతులు కూలీలు) మాత్రం దెబ్బతినకుండా చూడటం ప్రభుత్వవిధి. అది జరక్కపోతే వస్తూత్పత్తితో సంబంధంలేక క్రమక్రమ ఆర్థికమాంద్యపు విషఫలితాలకు దేశం బలిగా వలసి వస్తుంది.

కాబట్టి యీ తరుణంలో ప్రభుత్వం తిరిగి స్వతంత్ర్యేతర వ్యాపారులు తలెత్తకుండా చర్యలు తీసుకోవటమేగాక వుత్పత్తి చేసిన సరుకులన్నీ ఇప్పటికిప్పుడే అయినకాడికి తెగనెంపులు చేసుకోవలసిన అవసరం లేకుండా రైతులకు, కూలీలకు అప్పులరూపేణా అవసరఆర్థిక సహాయం చేస్తూ వుత్పత్తి డిమాండునునుసరించి వివిధవస్తువులకు వుండవలసిన నిజమైన ధరను నిలుపుటద్వారా ప్రజల ఆర్థికజీవనానికి స్థిరత్వం చేకూర్చాలి. అంతేగాని, స్వతంత్ర వ్యాపారులు ఈ ధరలతగ్గుదలవల్ల దెబ్బతింటారనే కనికరంతోద్ది వారివద్ద దొంగనిల్వ సరుకు అందగానే, ధరల నిలుపుదలకు గడంగి తిరిగి వారు తలయెత్తే అవకాశం మాత్రం కల్పించరాదు.

——

మద్రాసుకు గవర్నరుపాలనే

(1 వ పేజీతరువ)

చేసినపుడు, ఓడిపోయిన మంత్రులాన్ని గవర్నరుగా నియమించినపుడు, హైకమాండులోని మన నాయకుల బుద్ధిపూర్వక ప్రయత్నం తప్పితే, క్లిష్ట దశలోవున్న మనరాష్ట్రంలో కాంగ్రెస్‌తో చేరగలిగినవారైనా లేక్కకాని మిశ్రమ మంత్రివర్గ స్థాపనకు ఒప్పించకుండా వుంటారా? నిహార్రి వారి విజ్ఞతనే నిరాకరిస్తాడా? అందువల్ల ఈ లోపమంతా మనరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులైన పున్నవిటేకి తోయిని వేయడానికి లేదు.

అసలు మెజారిటీ మొదట తనకు బలంలేదని ఎప్పుడు తేలిపోయిందో అప్పుడే కృషీకార్ లోక్ లాంటి పార్టీలతో మిశ్రమ మంత్రివర్గ స్థాపన వుద్దేశాన్ని కాంగ్రెస్ కనుపరచివుంటే కమ్యూనిస్టులు ఇంత హంగామా చేయుటకు ఆస్కారమే వుండేదికాదు. కాని మన నాయకుల ప్రాంతీయదృష్టి రాష్ట్రాన్ని అరాచకంపాలు గావిస్తున్నది.

డెమోక్రటిక్ ఫ్రంటువారు మంత్రివర్గాన్ని నిర్మించే బలంలేదు. కాంగ్రెసువారు మిశ్రమమంత్రివర్గ స్థాపన ఇష్టంలేదు. ఇక ఈ పరిస్థితుల్లో గవర్నర్ పరిపాలన తప్పితే మార్గాంతరం కనుపించడంలేదు.

గవర్నర్క్రింద పదిలిన ప్రభుత్వం యెంతోకొంత చటుకరం గావచ్చు. పరిపాలన చక్కగా వుండవచ్చు. కాని అది కాంగ్రెసుకు ఏమి లాభకరమో మాకేమి అర్థంకావడంలేదు. పార్టీ దృష్టితో ఆలోచిస్తే అంతకంటే స్వవినాశకర నైతిక పరాజయం వుండదేమో. రాష్ట్రనాయకులు ఈనాటికైనా సక్రమ మార్గానికి వస్తారా?

—మా రాజకీయ విలేకరుడు.

ముఖ్యవార్తలు

రంగాగారి పర్యటన

వివిధ రాష్ట్రాలలో కృషీకార్ లోక్ పార్టీని బలవత్తరంగా నిర్మించుటకు ఆచార్య రంగాగారు ఈ నెల 12, 13 తేదీలలో యు పి; 15, 16 రాజస్థాన్; 17, 18 ఢిల్లీ; 19 తూర్పు పంజాబు; 20, 21 22, 23 మధ్యభారత్ లలో పర్యటించి 25 తేదీకి ఆంధ్ర చేరుకుంటారు.

రాయలసీమకు నష్టం

వేరుశనగ, ప్రత్తి ధరల తగ్గుదలవల్ల రాయలసీమ, పశ్చిమ తాలూకాల వారికి ఆరుకోట్ల రూపాయలు నష్టమట!

కృషీకార్ ప్రతిపక్షం

భారత కృషీకార్ పార్టీవారు సోషలిస్టులతో కలసి, పెకంలో అభ్యుదయ ప్రజాతంత్ర ప్రతిపక్షమును నిర్మిస్తారట!

రోజుకు లోటా!

మద్రాసు రాయలసీమ పర్యటనలోని కట్టుదిట్ట పటీ మజిలీయైన కమ్మనమల గ్రామంలో యింటికి రోజుకు అర్థ బందపాత్రెడు (4 ఔన్సులు) మంచినీరు లభించటమే దుస్తరమట!

సరిహద్దుగాంధీ

సరిహద్దు గాంధి అని ఆసేతుహిమాచలం పేరుపొందిన ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్‌ను పాకిస్థాన్ చెరసాలనుండి విముక్తి చేయించాలని ఐక్యరాజ్యసమితి కార్యదర్శిని ఇండిపెండెంట్ పార్లమెంటు సోషలిస్టు సభ్యులు అర్థించారు.

బ్లిట్జ్ అరెస్టు

ఉత్తర ప్రదేశ్ శాసనసభ అవమానకర మగుటీతి వ్యాసములు వ్రాసి ప్రచురించిరని బ్లిట్జ్ పత్రిక ఉప సంపాదకుడు హోమీమిన్ మిసీత్రి బొంబాయిలో అరెస్టు చేశారు. ఆయనను అరెస్టుచేసి తమ యెదుట హాజరు పరచాలని ఉత్తర ప్రదేశ్ శాసనసభ గావించిన తీర్మానం ఫలితంగా యీ అరెస్టు జరిగిందట! ఈ అరెస్టు అధికార రహితమైన, అన్యాయపు చర్యయని బొంబాయి హైకోర్టులో అర్జీ పెట్టబడింది!

పింప్రీలో పెన్సిలిన్

పూనావద్ద పింప్రీలో రాబొవు 2 కోట్ల వ్యయంతో, ప్రపంచ ఆరోగ్యసంస్థ సాంకేతిక సహాయంతో, భారతప్రభుత్వం ఒక పెన్సిలిన్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నది. నిర్మాణం మూడేళ్లు పట్టునుందట!

గర్భ జోస్యం

గర్భజోస్యం గర్భవతియైన స్త్రీకి పుట్టబోయ్యే బిడ్డ మగబిడ్డా? ఆడబిడ్డా? అనే విషయమై నూటికి 99 సందర్భాలలో సరియైన జోస్యం చెప్పటం యిపుడు శాస్త్రోక్తంగా సాధ్యమని అమెరికన్ శాస్త్రజ్ఞులు కనిపెట్టారు!

బొంబాయి ఎన్నికలు

బొంబాయి కార్పొరేషన్ యెన్నికలలో (124 స్థానాలకు) కాంగ్రెసుకు 56 స్థానాలు మాత్రమే వచ్చాయి. 49 స్థానాలలో కాంగ్రెస్ పోటీచేసి ఓడిపోయింది.

జనరల్ ఎన్నికలు తెచ్చిన గుణపాఠమును సోషలిస్టులు బాగా వల్లించుకున్నట్లుంది. అందుకనే గెలుపొందినవారికన్నా 42 స్థానాలలో పార్టీ అభ్యర్థులను నిలబెట్టారు. వారిలో 36 గురు ఎన్నికయ్యారు.

కమ్యూనిస్టుల మునిసిపల్ ఫ్రంటుకు మాత్రం నాల్గు వచ్చినాయి!

——

నెల్లూరు నలుమూలల్లో

— విమర్శకుడు —

తుపాకీ చోరీలు

మూలపేట రఘునాథ అంగళ్లో సోదాలు జరిపిన సందర్భంలో అనుమానాస్పదమని మీరా మునిస్వామయ్య అనే రిక్షావాలాను పట్టుకొనగా అతనిద్వారా గత 29 తేది రాత్రి కత్తిరించి 115 రూ॥ దొంగిలించిన కేసుగూడ బయటపడ్డది. ఈ సందర్భంలో రాఘవ సుందరయ్య (శేష్టు,) మునిరత్నం, కృష్ణయ్య గార్లను అరెస్టు చేసినారు. రు 115 లు కనిపించలేదుగాని ఆ డబ్బు పెట్టివుండిన మనిపర్సు మాత్రం వీరివద్ద దొరికింది. ఈ దొంగలముఠాలో ఒకడే, అన్న బేవుల రామచంద్రారెడ్డిగారి యింట్లోగూడ మారి కత్తిజూపి బెదిరించాడట.

• • •

దాశరివీధిలో టెలిఫోన్ హెడ్ ఆపరేటర్ గారియింట్లో 10 తేది రాత్రి దొంగలు దొరబడి, 2 పెట్టెలు తీసుకొనిపోయి, పగులగొట్టి, వాటిలో నూరు రూపాయలుమాత్రం అపహరించారు.

దాశరివీధిలో మరొక ముస్లిం యింటిలో 10 తేది రాత్రి, తలుపుతట్టారట! ఎవరు? అని పలకరించేసరికి పరుగెత్తి వెళ్లారట. ఆదేయింట్లో 11 తేది రాత్రి మళ్లీ గోడమీది లోపలకు రాగా, స్వంతదారులు అగపడగా, ఆ దొంగ వీధిలో 'గాన్' అని పిలుస్తూ పరుగెత్తాడట! అనగా పెద్దమనిషిగా నటించటం అన్నమాట!

• • •

13 తేది రథోత్సవంనాడు ఒక దొంగ ఒక శ్రీ మెడనుంచి బంగారు గొలుసు త్రెంపుతున్నాడట! కనుక్కొనగా గొలుసు మిగిలి జేసినాడని, నల్గురు పట్టుకొని, అది కక్కించి, పోలీసులకు అప్పచెప్పారని తెలుస్తున్నది.

• • •

మార్చి 8 తేది తిప్పరాజువారివీధి వేలమూరు వెంకటసుబ్బయ్యగారి 5 సం॥ కుమార్తె తప్పించుకుపోయినట్లు పోలీసురిపోర్టుచేయగా మూలపేట పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కె. రఘురామయ్య ఆ అమ్మాయిని వెతికి మూలపేటలో పట్టుకొని తెచ్చి, తల్లిదండ్రుల కప్పగించాడట. వారు యేదో బహూకరించబోగా దానిని డి. యస్. పి కి పంపమని చెప్పాడట! ఇతనెవరో పెద్దమనిషిగా కనపడతాడు.

• • •

6 తేది మధ్యాహ్నం పెద్దాసుపత్రినుండి తిరిన్ పేట పోలమ్మ అనేయువతి వస్తూండగా, ఆస్పత్రి ప్రక్కరోడ్డులో యిద్దరురౌడీలు ఆమెను చెరుకొని ఆమెవద్దవున్న పాత్రసామగ్రి అపహరించి, ఆమెను బలాత్కరిస్తుండగా, యీ కానిస్టేబుల్ రఘురామయ్య వాళ్లమీదకురాగా, ఆదొంగలు పరుగెత్తుండగా, వెంటాడి పట్టుకొని, ఆ పాత్రసామాను స్వాధీనపెట్టుకొని, వాళ్లమీద దారిదోపిడి కేసు పెట్టారట!

• • •

13 తేది రథోత్సవ సమయాన విశా... సినిమారోడ్డుకు వుదయం 10 గంటలప్పుడు ఒక పల్లెటూరు వ్యక్తి జేబులో పర్సు కొట్టేసి పారిపోతుండగా ఆంధ్రపత్రిక, పి. టి. ఐ విలేఖరి శాస్త్రీ ఆదిశేషయ్యగారు కర్రతోసహా 20 సంవత్సరాల కుర్రవాణ్ణి పట్టుకొని, కన్నికల ఆసుపత్రి వాదలిలోవున్న 1975 నెంబరు బీట్ కానిస్టేబుల్ కు అప్పచెప్పబోగా తాను జోక్యం పుచ్చుకొనని, స్టేషన్ కువెళ్లి రిపోర్టుచేసుకోమని అన్నాడట!

అంతట ఆదిశేషయ్య ప్రభృతులు ఆదొంగను తీసుకొని క్రయింబ్రాంచి స్టేషన్ కు పోతుండగా, కన్నికల ఆస్పత్రికి ఉత్తరంగా కపాడిపాళెం కలిసేచోట కపాడిపాళెంలోనుంచి ఒకగుంపు కర్రలతో తటాలున వచ్చి ఆదిశేషయ్య ప్రభృతులను కొట్టి దొంగను విడిపించుకొని వెళ్లారు. ఈవిషయం ఆదిశేషయ్యగారు క్రయింబ్రాంచి పోలీస్ స్టేషన్ లో రిపోర్టుచేసి, డి. ఐ. యస్. పి కి గూడ అప్పుడే తెలియజేశారు!

• • •

ప్రెసిడెంటుకు విందు

శాసనసభకు ఎన్నుకోబడిన జిల్లాబోర్డు అధ్యక్షుడు శ్రీ చెంచురామానాయుడుగారి గౌరవార్థం, జిల్లాబోర్డు వుద్యోగబృందం 9 తేది సాయంకాలం పెద్ద తేనీటివిందు చేసిరి. అధ్యక్షుడు శ్రీ శ్రీకంఠం కృష్ణారావుగారు, అన్నాక లోకమైనా, వేరే శాఖల గౌరవపత్రికల్లోగా ప్రభుత్వోద్యోగులకంటే జిల్లాబోర్డువుద్యోగులు హీనంగా చూడబడడం ఇక ఎంతమాత్రం సహించలేరని, అధ్యక్షులు శాసనసభలో వారి కష్టాలకొరకు పోరాడాలని కోరిరి. నాయుడుగారు తనకిచ్చిన గౌరవానికి కృతజ్ఞత తెల్పుతూ, సంఘబలాన్ని పెంపొందించుకొని, తమ బలంచేకూర్చి తామ రక్షణ పాటుబడగలనని వాగ్దానంచేసిరి. విందులో అధికార్లు, జిల్లాబోర్డు ఉద్యోగులు దాదాపు అయిదువందలమంది పాల్గొనిరి.

• • •

నాల్గు లక్షలు మునిగింది

నెల్లూరు సంతపేట బొమ్మా మాధవయ్య ఆయనభాగస్థ చిట్ ఫండుస్థాపించి పేదలిక్కడిని నాలుగు లక్షలదాకా ముంచివేశారు. ఇందులో నెల్లూరువారేగాక, కనిగిరి, ఆత్మకూరు, మున్నగు మెట్టతాలూకాల వారుగూడ, అధికశాతం పాల్గొనబడి ఇవ్వాళేమునిగిపోయున్నారు. కొందరు శేలకర్ణంతోగూడ పోగొట్టుకున్నారట. ఇందులో కొండేటి శాయమ్మ, పోకూరు మంగతాయమ్మ, మద్దెల రంగమ్మగార్లకుగూడా సంబంధం వున్నట్లు తెలుస్తున్నది. చిట్ ఫండ్ ప్రతివీధిలో వ్యక్తులు నడుపుచున్నారు. యిది చాలా అక్రమం. ఇట్లాగాకుండా జిల్లా కోఆపరేటివ్ బ్యాంకుగాని, అర్బన్ బ్యాంకుగాని, యీ చిట్ ఫండు పద్ధతిని ప్రవేశపెట్టి, నడపడం అత్యవసరం. ఒక్క ప్రిమియర్ బ్యాంకు మాత్రం యీ పద్ధతి ప్రవేశపెట్టింది. అదిగూడ గవర్నమెంటుకు యెంతవరకు బాధ్యతవహించియున్నదో తెలియదు. ఇదీగాక ప్రభుత్వం విచారించి ప్రజలకు సలహాయిస్తే బాగుండును. ఈ నాలుగు లక్షలు ముంచిన పెద్దమనుష్యులమీద పోలీసు తక్షణం చర్యతీసుకోవటం అవసరం.

• • •

శిస్తు రెమిషన్

ఈక్రింది ప్రదేశాలలో పంటలు నష్టపడిన గ్రామాలకు శిస్తు రెమిషన్ యిచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. పొదిలి, దర్శి తాలూకా అన్ని; ఉదయగిరి, కనిగిరి తాలూకా గ్రామాలన్ని (మోపాడు ప్రాజెక్టు గ్రామాలు తప్ప) వెంకటగిరి తా॥లో 230 గ్రామాలు, కలిగిరి, చిన అన్నలూరు, దిండిగం గ్రామాలన్ని, చుండి ఎస్టేట్ లోని 89 గ్రామాలు, కందుకూరు తా॥లో ఒంగోలురోడ్డుకు పడమర 76 గ్రామాలకు, మాగాణి, మెట్టలకు యీ శిస్తు రెమిషన్ వర్తిస్తుంది. పై తాలూకాలలో ప్రభుత్వం స్వాధీనపెట్టుకున్న అన్ని యెస్టేటుగ్రామాలకు యీ రెమిషన్ వర్తిస్తుంది. మాగాణి భూములు నాల్గణాలకు అంతకు తక్కువ పంటకు పూర్తి రెమిషను యివ్వబడును. అంతకు మించినపంటకు రెమిషన్ లేదు. మెట్ట భూమిలో ఆయకట్టు నాల్గణాలకు తక్కువవుంటే పూర్తి రెమిషను, అంతకు పైబడి, ఎనిమిదణాలవరకు సగం రెమిషన్ ఇవ్వబడును. అంతకుపైన లేదు.

ఆయకట్టు కానివాటికి నాల్గణాల లోపు పంటకుమాత్రం పూర్తి రెమిషన్. అంతకుపైన రెమిషన్ లేదు.

• • •

ఒకేసారి ముగ్గురు ఆత్మహత్య

నెల్లూరు తా॥ తిరిగొండ వాస్తవ్యుడు, కంసాలి, కందుకూరు నారాయణబ్రహ్మం, అతనిభార్య కనకరత్నమ్మ, అతని కుమార్తె లక్ష్మీకాంతం (5 సంవత్సరాలవయస్సు) మొన్న 4 తేది రాత్రి విషం పుచ్చుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ హత్యకు కారణమేమిటో తెలియడంలేదు కాని కమ్మరం ఆస్తి సంపాదం లేదని, దానిమీదట నారాయణబ్రహ్మం ఆత్మహత్యకు పాల్పడ్డాడని అంటారు. పోలీస్ విచారణ జరుగుచున్నది. ముందు బిడ్డకు తర్వాత భార్యకు విషంయిచ్చి చివరన అతను విషం పుచ్చుకొన్నట్లు తెలుస్తున్నది.

—మా వి.

బజారు ధరలు

[illegible] ఆముదం	పుట్టి 1.కి	211-1-3
[illegible] పెసలు	తూము 1.కి	22-0-0
[illegible] పెసలు	,,	20-0-0
కందులు	,,	21-0-0
తెల్లమినుములు	,,	27-8-0
పిల్లిపెసర్లు	,,	14-0-0
పచ్చిశనగలు	,,	25-0-0
చింతపండు	వీశ 1.కి	0-8-0
మంచిబెల్లం	,,	0-6-0
[illegible] మిర్చి	,,	1-8-0
ధనియాలు	రూపాయికి	4½ సేర్లు
నువ్వులు	తూము 1-కి	32-0-0
వేరుశనగకాయ	,,	8-0-0
[illegible]	1.కి	0-2-3
వేరుశనగనూనె	వీశ 1.కి	1-8-0
నువ్వుల నూనె	,,	2-8-0
పచ్చి ఆముదం	,, వీశ 1.కి	2-4-0
వంట ఆముదము	,,	3-0-0
కొబ్బరినూనె	వీశ 1.కి	2-8-0

వెండి — బంగారు

	మద్రాసు ధర	నెల్లూరు ధర
బంగారం ఎడ్వర్డు కాసు 1కి రు	67-0-0	67-0-0
,, నకరపత్తు		56-0-0
వెండి తులం 1కి ,,	1-10-0	1-10-0
పాట్లాబంగారం తులం 1కి ,,	88-0-0	88-8-0
మేలిబంగారం ,, ,,	87-0-0	87-8-0

• • •

అగ్నిభయం: గూడూరుతాలూకా పొర్లకట్ల గ్రామంలో 11 తేది మధ్యాహ్నం 5 ఇండ్లు దగ్ధమైనాయి. 5 వేలు నష్టం. నెల్లూరునుండి ఫైర్ యింజన్లువెళ్లి రక్షించారు!

—శేషం 6-వ పేజీలో

పూర్తి తగ్గింపు ధరలు

★ ★ ★

మీకు సిల్కు వస్త్రాలు ధరించాలనివుందా?

అయితే

ఇంతకంటే మంచి అవకాశం దొరకదు

- సినారా ప్రింటెడ్ సిల్కు
- తంజావూరు సిల్కు
- ప్లెయిన్ సిల్కులు
- బెనారస్ సిల్కు
- బెంగుళూరు చీరెలు
- మైసూరు క్రేప్
- కొళ్లేగాల్ కంచిసిల్కులు
- మైసూరు జార్జెట్

అన్నిటిధరలు పూర్తిగా తగ్గించివేశాం

ఈ తగ్గింపు మార్చి ఆఖరువరకే!

ఈ సదవకాశాన్ని జారవిడువకండి!

ఒక్కసారి విచ్చేయుండి!!

భారతీమార్టు లిమిటెడ్,

హెడ్డాఫీసు: మద్రాసు :: బ్రాంచి: నెల్లూరు

టెండరునోటీసు

1952-53 సంవత్సరమునకు నెల్లూరు జిల్లాబోర్డు సెంట్రల్ డ్రగ్ అండ్ మెడికల్ స్టోర్సునకు కావలసిన (1) ఆయుర్వేదమందు ముడిదినుసులు (2) కంటింజెంటు వస్తువులు సప్లై చేయుటకు సీల్డుటెండర్లు 1952 సంవత్సరము మార్చినెల 20 తేది సాయంత్రం మూడుగంటల వరకు నెల్లూరు జిల్లాబోర్డు ఆఫీసులో ప్రెసిడెంటు గారికిగాని - వారిచే అధికారము పొందబడిన ఆఫీసరువారి వద్దగాని చేరవలెను. టెండరు నమూనా ఫారములు సప్లయి చేయవలసిన వస్తువుల పట్టీలున్నూ ఫారము 1-కి రు 2-0-0 లు రెండురూపాయలు ఖజానాలో నెల్లూరు జిల్లాబోర్డుకు జమకట్టి, ఖజానా రశీదుతో జతపర్చిన అప్లికేషన్‌మీద నెల్లూరు జిల్లాబోర్డు ఆఫీసునుండి సదరు ఆఫీసు పనిచేయుదినములలో పొందవచ్చును.

యమ్. చెంచురామానాయుడు,
ప్రెసిడెంటు.
నెల్లూరు జిల్లాబోర్డు ఆఫీసు.
5-3-52.

జమీన్ రైతు చందా

సంవత్సరమునకు	10-0-0
అర్ధసంవత్సరమునకు	5-0-0
విడిప్రతి	0-3-0

నెల్లూరు ముచ్చట్లు

[5 వ పేజీకొరవ]

సీటీబజారు కేసు:- కావలిలో ఇలిండ్ల శ్రీరాములుగారు జనవరి 18 తేది రంగులు బ్లాక్ మార్కెట్‌లో అమ్మినందుకు సీటీబజారు నిరోధక సబ్‌ఇన్స్పెక్టరు 8-3-52 తేదిన అరెస్టు చేసి కేసు పెట్టిరి.

భరతనాట్యం:- ఎంక్వైరీలో పడిన నృత్యం జరిపిన చింతాసత్యంగారింటిలో గత నెల 19 తేది పెండ్లి సందర్భంలో తెనాలి భరతనాట్యం బాగున్నదన్నారు రసజ్ఞులు.

ఎవరిదీ ఎద్దు?:- కోవూరు తాలూకా లేగుంటపాడులో కొల్లురుదుర కోటారెడ్డివద్ద పుల్లబట్టల ఎద్దొకటి వున్నదట. దాని వరసుకొని తోలుకపోవచ్చును.

బుచ్చి చిరుతపులి:- గత 29 తేది కలిగిరి చెరువువద్ద నీర్లు త్రాగుటకువచ్చి బురదలో చిక్కుకొన్న చిరుతపులి "ఈ నీరాకలి పేల వచ్చిరి భయంపెట్లో గదె శూర్వరా" అని చింతిస్తుండగా, పొదిలితెలిసి పోలిస్ సబ్‌ఇన్స్పెక్టరు తుపాకితో కాల్చి చంపాడట.

వెంక్మఖంగారు:- శాసనసభ్యుడు వెంక్మఖంగారికి పొగిలింపుమీదకొస్తే, వెంకటగిరి డాక్టరు కెప్టన్ రామచంద్రరావుగారు వరుసగొత్తి రాత్రంతా సేవచేసి బ్రతికించారట. ఆయన పుణ్యాన ఆపాయం తప్పి వారి వెంక్మఖం బలగ ముంతా కృతజ్ఞత తెల్పుతున్నారు.

గండం తప్పింది:- కోగప్ప గారి మైనా మెండ లాకొని ధ్వజపెత్తనబడి వుండిన వనిగిరితాలూకా గ్రామాధికారి తూమాటి కృష్ణమూర్తిగారిమీద చివరకు నమ్మను ఆవిధేయతకింద ప్రాసిక్యూషన్ పెట్టడం, వనిగిరి సబ్ మేజస్ట్రేటు ఈ నెల 8 తేది కొట్టివేయుడం జరిగింది. ఇది జమాబందీ మామూళ్లమీదవచ్చిన ఈర్ష్యావరంపరగాక మరేమిటి?

ఎలక్ట్రిక్ మరణం:- మైకా గనుల వద్దకు వేసిన కరెంటు తీగను గత 28 తేది తురిమెర్ల వద్ద ఆవులు మేపుతున్న 14 ఏండ్ల కుర్రాడు స్థంభాన్ని ఎక్కి, తీగలు పట్టుకొని మరణించాడు.

పెద్దపెండ్లి:- శ్రీ సిద్దవరపు పిచ్చిరెడ్డిగారి తనయ సౌభాగ్యవతి సులోచనమ్మగారికిని, కలివెలపాడు శ్రీ చిల్లకూరు చెంచురామరెడ్డిగారికిని పాణిగ్రహణ మహోత్సవం వధువు గృహమున 6 తేది మధ్యాహ్నం విజయవంతముగా జరిగింది జిల్లాలోని ప్రముఖులందరూ విచ్చేసిరి.

దోమలబాధ:- టవునులో దోమలబాధ విస్తారంగా వుంది. ఛేర్మన్నడిగితే పదువాల్గు వేల రూపాయలు శాంక్షన్ చేశాము, ఇంకా ఏమైనా కావలిస్తే ఇచ్చుటకు సిద్ధంగా వున్నాము, ఇక కార్యనిర్వహణ హెల్తు ఆఫీసర్ను అడుగవలెంటాడు. నరసింహంగారంటే గా హెల్తాఫీసరు, రమణానంద మందింగా పనిచేసి దోమల నిర్మూలన కృషిలో కొంతవరకు కృతకృత్యులయ్యారు. హెల్తాఫీసరుగారూ! వెంటనే పల్లపుకాల్వలాంటి ప్రదేశాల్లో నివాసానికి కొట్లకోలది వుత్పత్తి అయ్యే ఈదోమలదండును రూపుమాపి ప్రజలు కంటినిండా నిదలోయేట్లు చేయుండని ప్రార్థన.

జయంతి:- రామకృష్ణ వివేకానంద స్వాముల జయంతి మహోత్సవం గత 2 తేది ట్రాన్గ్రిసిన్ యూనియను వారి యాజమాన్యమున జరిగింది. మాంసీయన్‌లో రామకృష్ణ మఠాధ్యక్షులు శ్రీ నిశ్శేయసానందస్వామిగారు చక్కగ వుపన్యసించిరి.

స్మారకోత్సవం:- కవికోకిల దువ్వూరు రామిరెడ్డిగారి స్మారకోత్సవం గత 26 తేది అడిషనల్ సబ్ జడ్జిగారి అధ్యక్షతమున జరుపబడెను. స్వర్గీయ రెడ్డిగారి అభిమానులగు బహుమతులు పంచిపెట్టబడెను.

బ్యాంకి ఎలక్షన్:- ఫిబ్రవరి 29 తేది సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్ష, వుపాధ్యక్ష, కార్యవర్గ ఎన్నికలు జరిగినవి అధ్యక్షులుగా రేబాల దశరథరామరెడ్డి, వుపాధ్యక్షులుగా వేమిరెడ్డి రాజారాంరెడ్డి, సభ్యులుగా వి. సుబ్బరాయుడు ఖాయుము, వి. కోదండరామరెడ్డి, డి. వి. రాఘవరెడ్డి, కమమళ్ల సుబ్బరామయ్య, వల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గార్లు ఎన్నుకోబడిరి.

బ్యాంకిదప్పుగా వున్నది. సరియైన కార్యక్రమమేదైనా జరిపితే సంతోషిస్తాం.

'నవయుగం' సంపాదకుని అకాలమరణం



'నవయుగం' సంపాదకుడు జి. జె. రావు బి. గుప్త 7 వేది రాత్రి హృదయచలనం ఆగి అకాల మరణానికి గురిఅయినాడని తెలుపుటకు చింతిస్తున్నాము. గుప్తకు ముప్పయి సంవత్సరాల వయస్సు. తల్లి, తండ్రి, ఇద్దరు సోదరులు, భార్య కలరు. వారి కుటుంబానికి, ఆప్త బంధు మిత్ర వర్గానికి మా సానుభూతి.

పబ్లిక్ ప్రాసిక్యూటరు:- మాజీ శాసనసభ్యుడు అన్సారీ సాహెబ్ గారిని పబ్లిక్ ప్రాసిక్యూటరుగా నియమించిరి.

ముస్లిముల కొక్కరికైనా శాసనసభ్యత్వం చూపలేనప్పుడు, ఇదైనా కొంతవరకు సామరస్యాన్ని కల్గించవచ్చు.

ఒక రిమార్కు:- గత 26 తేది కత్తితో పొడవబడి, పెద్దాస్పత్రిలో మరణించిన కేసు విషయంలో, ఇంతపెద్ద ఘాత జరిగినప్పుడు, ఇలాంటి ప్రమాదకరమైన కేసుల్లో ఆస్పత్రికి పత్రిక్కవవుండికూడా జిల్లా డాక్టరు రాకపోవడం మాత్రం చాల ఆక్షేపణీయమైన విషయం. రక్తం ఎక్కువగాపోయిన కేసుల్లో, అన్య రక్తాన్ని ఎక్కించే సదుపాయం లేకపోవడం పెద్దలోపంగా కనపిస్తుంది శాసనసభ్యులు ఈ రెండు విషయములను గూర్చి చర్య బుచ్చుకుందురుగాక! ఆర్. యం. ఓ. హనుమంతరావుగారు పారమార్థిక చింతతో ఎక్కువ కృషిచేసినందుకు మాత్రం సంతోషం. కాని మరొకరి సహాయం లేకుండా రాత్రి, పగలు ఒక్కరునిచే సేవ చేయడం సాధ్యమా?

హరిజన బాలికా హాస్టల్

నెల్లూరు హరిజన బాలికాహాస్టలు 13 వ వార్షికోత్సవమును, హాస్టలు నూతన భవన నిర్మాణనిధికై హాస్టలు బాలికలచే భరతనాట్యమును ప్రహ్లాద నాటకములోని కొన్ని రంగాలను ప్రదర్శింపనెంచితిమి.

వార్షికోత్సవ సందర్భంలో శ్రీమతి జి. వరలక్ష్మిగారు (సినిమాతార) బాలికలకు బహుమతులు పంచిపెట్టుటకు దయతో అంగీకరించిరి.

మా హాస్టలు నూతన భవననిర్మాణమునకు విరాళములనిచ్చిన ఉదారహృదయులకు కృతజ్ఞత అహ్వానమును అందుకొనప్రార్థన.

ఇప్పుడు నూతనభవనమునకు పునాదులు మాత్రమే వేయగలిగితిమి. ఇంక భవననిర్మాణమునకు ఎంతో ధనము అవశ్యకము గానున్నది. కాన ఇతోధికంగా విరాళములనొసంగవలయునని వార్షికోత్సవ సందర్భంగా పాల్గొని కార్యమును జయప్రదంచేయగలరని ప్రార్థిస్తున్నాము. తేదిని ముందుగా తెల్పెదను.

—అల్లాడి అన్నపూర్ణమ్మ

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టర్ పిళ్కా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్సు
11, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు.
బెంగళూరు బ్రాంచి: 7, సారంగపాణిపేట - తిరుచ్చిరాపల్లి. తిరువారూరు బ్రాంచి: 15, వుగిలిచ్చకిన్నెవీధి - తిర్పుతురం P.O
— అన్ని మందులషాపులలోను దొరుకును —



మహాత్రిఫలాది తైలము.
రక్తపోటు,
నిద్రాభంగము - శిరోభ్రమ.
మనోదౌర్బల్యములకు
★
కల్పాశ్రమము
నెల్లూరు.

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణిడిపో.
మా "భువనేశ్వరిగుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రివాతం, పచ్చ, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధములమాత్రమే వాడుడు. వ్యాధి వివరము తెలుపుడు - యింతవరకు ముంచినవారి ప్రశంసలులో చేరు—
8 రోజులకు ఔషధము రు 7-0-0 లు ప్యాకింగ్ పోస్టేజి వేరు.
"ఆయుర్వేదశేఖర" - "వైద్యవిశారద" "కవిరాజ" కాకర్ల వెంకటప్పయ్య.
పక్షవాతస్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేదప్రాక్టీషనరు - 222 కొత్తవారిపేట - నెల్లూరు

★ మధురకవి మాధవ పెద్ది ★

(2 వ పేజీ తరువ)

ఆయన కావ్యాలకంటే, ఆయన హాస్యపద్యములకే — చాటువులకే ప్రసిద్ధి కలిగింది.

అధునిక కవులలో లవకరాజా అప్పారావు గారికే, ఈయన జీవితానికీ కవిత్వానికీ అవినాభావ సంబంధమున్నది.

ఆయన ఎంత హాస్య ప్రకృతి గలవాడైనా, ఆయన గొప్ప భక్తుడు అన్నమాట గుర్తించుకోవలెను.

ఆయన అనేక సభలలో గౌరవం పొందాడు. విజయవాడ రసికులు ఆయనకు సత్కారము ఏర్పాటుచేసి చందన తాంబూల కానుకలతో కృతజ్ఞతాంజలి తెలిపి సువర్ణ ఘంటాకంకణముకూడా తొడిగారు. ఈ సన్మానముకల్లి ఏనుగు ఎక్కవలెనని సైతినని అమరావతి పోవుచేగారె దానిని ఇలా భావించాడు ఈ హాస్యప్రియుడు.

"స్తంభంపిస్తరకన్నా గూడ సభను
స్తంభలయ్య, మున్ముందు జే
గంటంటో బుచు, నీమహాదకి పెలు
గజ బోమ్ము సాదారకం
లంటిని విందును హోస్యమున్, బరమ స
ఖ్యంబన్న యద్దానికీ
ఘంటాకంకణపుర్ లభోరాస్యతియో, కా
ర్యాణంబు సూర్యాత్మజా"

కృతులు

1. సతీస్మృతి, 2 పంచవటి, 3. బృందావనము, 4. ఉమరఖయ్యాము, 5. చాటువులు, 6. మృత్యుంజయ శతకము.

ఇక ఈ కవి సందేశమేమిటని గుర్తించవలసి యున్నది.

"మృత్యుసరస్వతీకటక
నిర్వాణమున్ ప్రకటించుకొంచు సా
హిత్య, సరస్వతీహృదయ
మిచ్చుచు, గాన సరస్వతిన్ బలెన్
సత్యపదార్థకీర్తనము
సల్పెదు మర్త్యవితా సరస్వతీ
నిత్యతచాలు, స్వర్గమును
నీరసమిదా, రససిద్ధిముండటన్"

ప్రణవమంత్రమైన చిత్సుఖము, కావ్యరసపరాయణత్వము, ఈ రెండే ఈ కవికి కావలసినవి. అదే ఆయన అరమరలేక తన కవితలో చాటాడు.

"నాలో కొన్నివిశాలనుండి ఎవడో గానస్వరంబాడుచున్" అన్నాడు. అనగా ప్రణవ మంత్రపరాయణుడైనాడన్నమాట. మృత్యుంజయ స్తవములో కుదరు పురాణదంతుల దర్శనమే కేవల పరమార్థమని చేర్కొన్నాడు.

ఆయనను హాస్యప్రకృతిగలవానిగామాత్రమే లోకం గుర్తించి ఆయన గొప్ప భక్తుడని, తత్వదర్శకుడని తెలుసుకోలేకపోయింది.

ఆంధ్రలోకం ఆయనను అసమాన హాస్యకవిగా ఎరిగినంత ప్రౌఢ కవిగా ఎరుగదని చెప్పవచ్చును. సాధారణ లోకమే గాక, కవిలోకముకూడా ఆయన హాస్యకవితల్లనే అధికంగా ముగ్ధమగుటవల్ల, మాధవపెద్ది చాటుకవిత ఆయన ప్రౌఢకవితకు చెప్పరాని అపచారము చేసినది. హాస్యరసానికిగల సహజ సౌలభ్యమే ఇందుకు కారణము.

మందరరామశాస్త్రి 'సత్యవాది' అని ఎరిగినవారెందరున్నారో! ఆంధ్రహాస్యత్వాన్ని కలిగించిన మహాకవులలో శాస్త్రిగారు ఒకరు. 'పిట్టరెడ్డి మారిగొక్కుడి' అను పొంతెన మాధవపెద్దిరెడ్డిల సార్థకము.

ఆయన కృతులలో "మృత్యుంజయశతకం"

గొప్ప కవి. మాధవపెద్ది సహజహాస్యప్రకృతి, భక్తి, ప్రౌఢకావ్యము, మహాశాస్త్రకొంది ఈ కవితానికి శాశ్వతత్వమూ, కవికి అమరత్వమూ కలిగించినవి.

పాతిక ప్రపంచపుకవులను గుర్తించుటకు రావిపాడు మాదిరులపేరవి, రసముసు. గుట్టలు గుట్టలుగా గ్రంథాలు వ్రాసినంతమాత్రాన కవి గాడు.

'ఉమరఖయ్యాము' రుబాయిలెన్ని! ఆయనను రసికలోకము గొప్ప కవిగా భావించుట లేదా?

సంస్కృతమున 'సూర్యశతకము' ఒకటి చెప్పి మయూరుడు గొప్ప కవి అనిపించుకొన్నాడు.

అంతదూరముపోనేల? ధూర్జటికిగల గౌరవము ఆయన "కాళహస్తిమహాత్మ్యము" అనే ప్రబంధాన్ని బట్టిగాక; కాళహస్తి శతకమనే గ్రంథాన్ని బట్టే అని గ్రహించాలి.

మన మధురకవి రామాయణ ఘట్టాలు, మృత్యుంజయస్తవము, ఆయనకు మహాకవికి గల గౌరవము కలుగజేయును.

హాస్యకవితలో, ఆయన నిస్సపత్నికమైన కవితా సింహాసనం అధిష్టించకే అధిష్టించాడు.

గుంటూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 464 of 50. E. P. 466 of 51.

వీభుతల బ్రహ్మానందరెడ్డి —(వాది) D. H. R.
(2) పల్లె అప్పిరెడ్డి కుమారుడు రాజుకృష్ణారెడ్డి —ప్రతివాది J. D. R
(పా) లంకెలకూరపాడు Guntur D. M. C.

యీ సెలవులలో జప్తుకాబడిన 2-వ ప్రతివాది తా॥ స్థిరాస్థిని ధరలు నిర్ధారణచేసి వేలంవేయించుటకుగాను 2-వ ప్రతివాదికి సేలునోటీసులు యొన్ని పర్యాయములు చేసినను జారీకానందున తిరిగినోటీసునిమిత్తం 18-3-52 తేదికి వాయిదా వేసినారుగనుక 2-వ ప్రతివాదికిగల అక్షేపణలు వాయిదాలోగా కోర్టువారికి తెలుపుకోవలెను. లేనియెడల వాదికోరిన ప్రకారం ఉత్తర్వులు కాబడుననీ ఇందుమూలముగా తెలియచేయడమైనది.

—జాగపూడి యజ్ఞనారాయణ, వాది అడ్వకేటు.

కావలి డి॥ ము॥ కోర్టులో

స్మాలు నెం 285 / 1948 సం.

పొత్తూరు సుబ్బరాయుడు —వాది.
యీ తేముక్కల రామచంద్రారెడ్డి—ప్రతివాది.

యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 2-4-1952 తేదిన బహిరంగమైన వేలం వేయబడును.

— షెడ్యూలు —

కావలి సబు రిజిస్ట్రేషన్ లో చేరిన కావలి బిట్ II గ్రామములో ప్రతివాది తా॥ నెం 15 దట్టా దాఖలా కోరుమాగాణి సర్వే నెం $\frac{1320}{1319}$ దు $\frac{8-30}{3-74}$ టు శిస్తుగల రు $\frac{49-5-0}{22-3-0}$ లు కల్లు యు 12-4 ట్లులో ప్రతివాది 1/3 భాగం యు 4-1 టుకు హద్దులు: [తూ] కాల్వ [ద] యీతేముక్కల రామాదిరెడ్డి - మమ్మిగాండ్ల భూములు [ప] ప్రతివాదిభూమి [ఉ] పొట్టి అంజయ్య వగైరాలభూమి. యీ హద్దులలోని భూమి సర్కారుపాటు రు 4040-0-0 లు.

—శ్రీరామగిరి రామసూ శ్రీ. డిల్లాకోర్టువకీలు.

గుమస్తాలు కావలెను.

శ్రీ కస్తూరిదేవి గరల్సు హైస్కూలులో పని చేయుటకు స్కూల్ ఫైనల్ ప్యాసైన అనుభవజ్ఞుడగు ఒక గుమస్తా ఒక అటెండెంటు కావలెను.

జీతము గుమస్తాకు 45-2-60-3-90
డి. ఎ రు 22 లు.
అటెండరు రు 22-½-35
డి. ఎ. రు 18 లు.

దరఖాస్తులు స్కూలు కమిటీ సెక్రెటరి గారికి పంపుకోవలెను.

నోటీసు

★

మార్కాపురం డి॥ ము॥ కోర్టులో
నె రు.

కాకర్ల లింగశాస్త్రి-(మైనర్)-కేరగుడిపి —వాది - పిటీషనరు.
గుండెబోయిన చిన్నతిరుమలయ్య - (మైనర్), విశ్వనాథపురం —వాది - రెస్పాండెంటు.

గుండెబోయిన చిన్నతిరుమలయ్యకు: ఈ పెంబరు వారి నీపైన దావా దాఖలుచేసి వుంచేటందున మీకుగల ఆక్షేపణలు 28-3 1952 తేదిన పగలు 11 గంటలకు కోర్టువారి యెదుట హాజరై తెల్పుకోవలెను. లేనియెడల మీ పక్షమున ఏకపక్షంగా తీర్మానించబడునని ఇందువల్ల తెలియజేయడమైనది.

—పాలుట్ల విశ్వనాథరావు—వాదివకీలు.



స్థాపితము 1920

కుష్టు - బొల్లి

సుఖరోగాది చికిత్సానిపుణులు

తేటలగు - ఉచితము

రెడ్డి & కో., [రిజిస్టర్డు]

H.O. గోపాలపురం-(తూర్పుగోదావరిజిల్లా)

(వయా — కొవ్వూరు)

బ్రాంచి:- కావువీధి - నెల్లూరు





నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారుచేయబడి యున్నవి. శీఘ్రముగా ఆర్డరు యిచ్చినట్లయితే వెంటనే చేసి యివ్వబడును.

గనోక్విన్

అన్ని సెగలకు గంటలలో గుణము

ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి.

కుష్ఠు — బొల్లి

వగైరా మేహ మర్మరు — సెగ — సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స.

క్యాటలాగు ఉచితం.

జి. వి. రెడ్డి & కో., [రిజిస్టర్డు]

"ధన్వంతరి భవనం"

గోపాలపురం :: తూర్పుగోదావరి.

యోగ రత్నాకరము

ఆయుర్వేదగ్రంథములలో అత్యుత్తమమైనది

ప్రతము - ద్వితీయసంపుటము రు 13/-

భర్త్యులు ప్రత్యేకము.

డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు

కందుకూరివీధి — నెల్లూరు.

అందాన్ని — ఆనందాన్ని
రెంటినీ యివ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు
నగలవర్తకులు
చిన్నబజారు — నెల్లూరు

చిత్రజగత్

'మల్హార్'

అందాలరాణిగా సూర్యకుమారి

ప్రపంచ సౌందర్యరాణిని ఎన్నుకోవడంకోసం జరుగుతోన్న పోటీలో ఇండియా కూడా పాల్గొని "ఇండియా సుందరి"ని పంపించబోతోంది.

'ఇండియాసుందరి' ఎన్నికలో పోటీ చెయ్యడంకోసం - మొన్న ఎనిమిదవ తారీఖున మద్రాసు సుందరిని నిర్ణయించడం జరిగింది. ఆనాడు 'అందాలరాణి' పోటీలో పన్నెండుమంది యువతులు పాల్గొన్నారు. శ్రీమతి అమ్ముస్వామినాథన్, శ్రీమతి కుట్టిరమణయ్య, మిసెస్ హాల్‌వర్, మిసెస్ ఎస్. టిలీ, జస్టిస్ గోవిందమ్మన్నార్, మాజీమంత్రి గోపాలరెడ్డి, ప్రసిద్ధ చిత్రకారుడు దేవీప్రసాదరాయ్ చౌదరి, శ్రీ మహాదేవన్ గారలు ఆనాటి పోటీకి జడ్జీలుగా ఉన్నారు. మద్రాసు నుంచి - మిస్. హీనా హొస్సేన్, లాస్లోర్, టంగుటూరి సూర్యకుమారి, రాజిత లోచన, స్వర్ణాంబాళ్, హేమమాలిని విజయరాఘవన్‌లు పోటీకి నిలబడ్డారు.

బెంగుళూరునుంచి - మిస్. మేరీబస్టర్, మిస్. ఈవా ఏంజెలాడిల్లన్, దినూపాకర్, లలితామద్ర, లీలాథిగవంత్ రాజ్, పోటీలో పాల్గొన్నారు.

శ్రీమతి సూర్యకుమారి లేతనారింజరంగు చీరకట్టుకొని, మెరిసిపోయే ముత్యాల సొమ్ములతో - ఒక సౌదామినిలా ఆవేదికమీదికి సాక్షాత్కరించి అటు ప్రేక్షకుల్నీ ఇటు జడ్జీలనుకూడా సమ్మోహపరచి మిస్. మద్రాసుగా నిర్ణయించబడింది. రెండవ స్థానంలో - నాట్యకళలో మంచి కృషిచేసిన హేమమాలిని నిర్ణయించబడింది. హేమమాలిని మనోహరంగా తయారై ఒక విద్యార్థినిగా ప్రేక్షకులముందు సాక్షాత్కరించింది. ఆమె దక్షిణ కళలంధించాస్తే - మన ప్రాచీనశిల్పం గుర్తుకొస్తుంది.

ఆ తర్వాత బెంగుళూరు సుందరీమణులలో లలితామద్రా ప్రథమస్థానాన్ని, లీలాథిగవంత్ రాజ్ ద్వితీయస్థానాన్ని ఆక్రమించుకొన్నారు.

మద్రాసు, బెంగుళూరు సుందరీమణులలో ప్రథమ ద్వితీయ స్థానాలనుపొందిన వనితామణులు - మిస్. ఇండియా ఎన్నికలో పోటీ చెయ్యడానికి బొంబాయి పంపించబడతారు.

ఈ పోటీ కార్యక్రమానికి శ్రీ భావనగర్ మహారాజా అధ్యక్షస్థానాన్ని అలంకరించారు. పోటీలో పాల్గొన్న పన్నెండుమంది యువతులకు గోపాలరెడ్డి వెండిబడ్డీలను బహూకరించారు. సూర్యకుమారికి, లీలకి జయమాలవేసి కంఠాభరణాలనుకూడా బహూకరించారు. భారతీయ స్త్రీ సౌందర్యానికి ఆదర్శాన్ని నిర్ణయించడమే ఈ పోటీ ఆశయమని ఆర్గనైజర్సు వతాన్‌వాలా ప్రతినిధి మిస్టర్ జోషీ అన్నాడు.

❖ ❖ ❖



యువావారి 'టింగురంగా' లో హాస్యత్రయం రామమూర్తి, రేలంగి, కనకం

ప్రియురాలు చిత్రం చిత్రవధ చేయబడిందా?

ప్రియురాలు చిత్రం విడుదల అయిన తర్వాత. రెండువారాలపాటు మెజిస్టిక్‌లో ఒకే గందరగోళం జరిగింది. ఎవరినోటంటవిన్నా ఆ చిత్రం గురించిన మాటలే! ఎక్కడికి వెళ్లినా ఆ చిత్రం గురించీ, ముఖ్యంగా దాని దర్శకుడు గోపీచంద్‌ను గురించీ చెప్పుకోవడమే. కృష్ణకుమారి బాగాచేసిందని ఒకరూ, లక్ష్మీకాంత హీరోయిన్ యేమిటని మరొకరూ, 'అదిగో ఆ జగ్గయ్య ఉన్నాడే అతను హీరో-టగా' అని ఇంకొకరు ఇయన. 'ఇంక గోపీచంద్ ఫిలిం ఫీల్డునుంచి రిటైర్ అవ్వుకోవాలని భారత ఫిక్చర్స్ ప్రొడ్యూసర్ కృష్ణమూర్తి అంటున్నాడటగా,' అంటున్నాడో ఆయన, ... 'అదేమిటండీ గోకేర్పూడి కృష్ణమూర్తి మొన్ననీమధ్య ఓ పత్రికలో తన "ప్రియురాలు"ని గురించి రాస్తూ- గోపీచంద్ మేధావి ఆయన రచయిత అని మేధావి అయిన దర్శకుడు అని రాజాజే అంటున్నాడు ఎదరాయనతో.

'అల..........' అని ఆశ్చర్యపోయాడా వ్యక్తి.

'అంతేకాదు. ఆ పత్రికలోనే మ్యూజిక్‌కి లక్ష రూపాయలు ఖర్చుపెట్టినట్లు ఆయన రాసేరు. తెలుసా? ఎవరో పత్రికా సంపాదకులు ఈ విషయంమీద మ్యూజిక్ డైరెక్టర్ రాజేశ్వరరావుని ప్రశ్నిస్తే- అన్నే లక్షరూపాయలు మ్యూజిక్‌కి ఎందుకండీ? మహా అయితే ఏ మూడ్వయి అయిదువేలో అయివుంటుంది. అంతకంటె ఎక్కువ అవడానికి ఆస్కారం లేదనికూడా రాజేశ్వరరావు అన్నాట్ట..."

ఎక్కడికెళ్ళినా, ఇటువంటి విమర్శలే వినిపిస్తున్నాయి. ఏ విమర్శయూ నిర్ణయించలేక ఆఖరికి ఓనాడు బయల్దేరి ప్రియురాలును చూసి వచ్చాను. 6-15 నిముషాలకి ప్రారంభమైన ప్రదర్శన. 10 గంటలకి పూర్తి అయింది.



భరణీవారి 'ప్రేమ' లో ఒక ఘట్టం

చిత్రంలో కామెడీ, సాంగ్సు కలిసి ఎక్కువ 'ఫుటేజ్'ని ఆక్రమించుకున్నాయి. ఇందులో మొత్తం 19 పాటలవరకూ ఉన్నాయి. పాటలన్నీ చాలా పెద్దవి. పందొమ్మిది పాటలూ- మొత్తం ఇంచుమించు ఏడువేల అడుగులు పోయి వుంటుంది. కామెడీ ఇంచుమించు ఏడువేల అడుగులపైనే ఆక్రమించుకొని వుంటుంది. 12 వేల అడుగులు యిూ రెండింటికేపోతే. ఇక మిగిలింది ఏ ఏడువేల చిల్లరో వుంటుంది. అదే అసలు కథ!

ఈ చిత్రాన్నిచూస్తే ఎడిటింగ్ జరిగినట్టు కనిపించడంలేదు. ఎక్కడా "డిసాల్వ్" లేవు ప్రముఖులైన "క్లోజ్" దేనికోసం వదూ ధావంచెప్తారు! చిత్రి నిజయానికి ఆయువుపట్టు "ఎడిటింగ్" ఆ ఎడిటింగ్‌లో ఆరితేరినవాడిగా ఫీల్డులోవున్న "శ్రోత్రీ"- "ప్రియురాలి"ని చిత్రవధ చేశాడంటే ఇందులో, తెర వెనుక భాగోతం వున్నట్టు కనిపిస్తోంది. ఒక్క డైరక్టర్ గోపీచంద్ లేకుండా కటింగ్ టేబుదగ్గర ఫైనల్ కట్ చేయించి ఆయనకి చూపించకుండా ప్రింట్ కోసం లేబొరేటరీకి పంపడం జరిగిందంటే ఘోరం.

సన్నివేశానికి అలంకారంగా - రికార్డింగ్ ఎఫెక్ట్సు చిత్రంలో లేకంటే ఎలా ఉంటాయో? అని ఎదురుప్రశ్న వేసాడట మ్యూజిక్ డైరక్టర్ రాజేశ్వరరావు. డైరెక్టర్ లేకుండా రీరికార్డింగ్ చెయ్యడని చెప్పిపోయిన గోపాలుగూడా ఉన్నాయంటు రాజేశ్వరరావుకి.

అంతెట్టి సుబ్బారావుపాటల రచనగాని, ట్యూన్సుగాని ఏంబాగా లేవు, రెండో మూడో తప్ప!

కథ - సమాజానికి సంబంధించింది. గోపీచంద్ తీసుకొన్న యితివృత్తం చాలాగొప్పది. ఆయన సృష్టించిన పాత్రలు నిజానికి సామాన్యమైనవికావు. విఠల్ రావుపాత్ర తీరు ఎంతో చక్కగావుంది. వ్యక్తిత్వంలో కొట్టుకుపోయే అతని వ్యక్తిత్వసృష్టికి గోపీచంద్‌కు అభినందన.

ఈ చిత్రాన్ని ఇంతవరకు క్లాస్ పిక్చర్సు ఉండే తరగతికే.

ఆయాపాత్రల్ని అందులో నటించిన వారెవరూ నటులు ఏమీ అర్థంచేసుకోలేకపోయిన మాట నిజం. అందుచేత-ఆర్టిస్టుల, అందులోనూ ఆ వర్ధమాన నటీనటుల నటనను గురించి వ్రాయడం అనవసరం.

పల్లెటూళ్ళు

(3-వ పేజీ తరువాత)

తోడామండీకి అధికార్లు ఈ అన్యాయాన్ని గమనించి, మాకు చక్కెర కోటా ఇప్పించెదరుగాక!

—చక్కెరయ్య

❖ ❖ ❖

శాటిపర్తి:- కంటే బేమను పేసేవాలిని. పట్టణసుద్ధ వర్తకులను అదుపులో పెట్టలేనిపో పోలీసు చట్టాన్ని దుఃఖింస్తుంటే, ఇక గౌరవించే వెలవనీ మా పోలీసు రైతుల మూడు తూముల ధాన్యం పొరుగూరుకు దాటుతుంటే యుత జనసేవాసంఘం వాటిని పట్టుకొని పోలీసు చేర్పింది. బాధ్యతగలఉద్యోగులు ఇలాటిపనులు చేయకుండా వారించడం అవసరం! —ఓ. వి.

❖ ❖ ❖

శాఖవారిపల్లె:- డాక్టర్ వి. వి. శర్మగారి అధ్యక్షతన గత 23 తేదీ జరిగిన గ్రామాభ్యుదయ సంఘ సమావేశంలో రేడియో సెట్టుతో కూడా ఒక గ్రంథాలయాన్ని స్థాపించాలని తీర్మానించబడింది.

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St., Nellore.